మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం - 25 - మార్చి - 2025 : పేజీలు 12

## పిటీషన్లకు చట్టపరిధిలో న్యాయం చేయండి

- జిల్లా ఎస్పీ వి.రత్న
- జిల్లా పోలీసు కార్యాలయం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 60,పిటీషన్లు



మిగతా 2లో

## పిజిఆర్ఎస్ వినుతలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

- జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్



మిగతా 2లో

# అధైర్య పడకండి...అండగా ఉంటాం

- పంట నష్టాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తాం
- రైతులకు ఖచ్చితంగా న్యాయం చేస్తాం
- రాష్ట్ర బీసీ,ఈ.బి.సి సంక్షేమం, చేనేత,జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత.



గొడ్డుమర్రి,నీర్జాంపల్లిలలో అకాల వర్షానికి నెలకొరిగిన అరటి పంటలను పరిశీలించిన రాష్ట్ర మంత్రి సవిత, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ,జె.సి శివ్ నారాయణ్ శర్మ



అధైర్య పడకండి, అండగా ఉంటామని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత రైతులకు భరోసా ఇచ్చారు.సోమవారం సాయంత్రం యల్లనూరు మండలం గొడ్డుమర్రి గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు క్రిష్ణంనాయుడు, నీర్జాంపల్లి గ్రామ పరిధిలో రైతు జిక్కా శంకర్ పొలాల్లో అకాల వర్షానికి నెలకొరిగిన అరటి పంటలను సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మలతో కలిసి మంత్రి సవిత పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. ప్రకృతి విపత్తుకు అందరూ చింతిస్తున్నామన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులకు, మంత్రులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారన్నారు. స్వయంగా వెళ్లి పరిశీలించి నివేదికలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తమను ఆదేశించారన్నారు. క్షేత్రస్థాయిలో చూసుకుంటే చాలా దారుణమైన పరిస్థితి ఉందన్నారు. రెండు మూడు రోజుల్లో పంట కోతకు సిద్ధమై టన్ను 18 వేల రూపాయులకు వ్యాపారుల నుంచి రైతులు అడ్వాన్స్ కూడా తీసుకోవడం జరిగిందన్నారు.

**అనంతపురం, మార్చి 24 మనం న్యూస్ ప్రతినిధి :** గాలితో పాటు వడగళ్ల వాన రావడంతో కాయ బాగా దెబ్బతిన్న దన్నారు. దీంతో ఎవరు పంటను తీసుకోక పోవడంతో పాటు జూస్ కి కూడా వెళ్లలేని పరిస్థితి ఉందని, రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ అధికారులు పంట నష్టం అంచనాలలో ఉన్నారని, రెండు జిల్లాల్లో యల్లనూరు, యాడికి, పెదపప్పురు, పుట్లూరు, లింగాల, జమ్మలమడుగు మండలాల్లో

మిగతా 2లో



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్లకు సత్వరమే న్యాయం చేయండి



- 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీష్
- అనంతపురం జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కు 63 పిటీషను

**అనంతపురం క్రైమ్ మార్చి 24 మనం న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జగదీష్ జిల్లాలోని పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహి ంచిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్ర మంలో ప్రజలు 63 పిటీషన్లు అందజేశారు. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా

మిగతా 2లో



## దుర్గం ప్రజల మంచి కోసం కలిసి పనిచేద్దాం

**రాయదుర్గం మార్చి 24 మనం న్యూస్ :** రాయదుర్గం పట్టణ అభివృద్ధికి కలసి పనిచేద్దామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాయదుర్గం మునిసిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు తమపై అత్యంత నమ్మకం, విశ్వాసంతో ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించారని వారిపట్ల ఎప్పటికి కృతజ్ఞతతో ఉంటామన్నారు. వెనుకపడ్డ రాయదుర్గం పట్టణ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. నిధుల కొరత వెంటాడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొంటు అదనపు నిధుల కోసం ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా 2లో




## ఉద్యాన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- అధికారులు సమగ్రంగా పంట నష్టం అంచనా వేయండి
- అరటి రైతుల ఆత్మహత్యాయత్నం బాధాకరం
- బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



మిగతా 2లో

## చేనేత ముడి సరుకుపై జీఎస్టీ తొలగించాలి





ఆంధ్రప్రదేశ్‌లో చేనేత జవుళి రంగ అభివృద్ధి, కొత్త ప్రాజెక్టుల కోసం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వినతి

**అనంతపురం. మార్చి 24 మనం బ్యూరో :** చేనేతముడి సరుకుపై జి. ఎస్టీని తొలగించాలని, ఆంధ్రప్రదేశ్ లో చేనేత, జవుళి రంగాల అభివృద్ధి కి సహకరించాలని కోరుతూ సోమవారం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ న్యూ ఢిల్లీలో కేంద్ర అదనపు కార్యదర్శి రోహిత్ కంసాల్, హస్తకళల అభివృద్ధి కమిషనర్ అమృత రాజ్, చేనేత అభివృద్ధి కమిషనర్ బీనా లను కలసి వినతి పత్రాలు సమర్పించారు.అంతేకాక రాష్ట్రంలో, చేనేత, హస్తకళ రంగాల అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా గుంతకల్ స్పిన్నింగ్ మిల్లు పునరుద్ధరణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. 1991 నుంచి మూసి వేయబడిన ఈ మిల్లును పునః ప్రారంభించేందుకు పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు,

మిగతా 2లో

## చేనేత ముడి సరుకుపై జీఎస్టీ తొలగించాలి

పారిశ్రామిక పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆయన కేంద్రాన్ని అభ్యర్థించారు. ఈ మిల్లును తిరిగి ప్రారంభిస్తే స్థానికంగా ఉద్యోగ అవకాశాలు పెరిగి, ఆర్థిక వ్యవస్థ మెరుగవుతుందని ఎంపీ పేర్కొన్నారు. అలాగే, టెక్స్టైల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ స్కీం కింద హిందూపురం వ్యాపార్ అపారెల్ పార్క్, తారకేశ్వర టెక్స్టైల్ పార్క్, గుంటూరు టెక్స్టైల్ పార్క్ లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల గురించి వివరాలు కోరారు. రాష్ట్రానికి కేంద్రం అందించే నిధులు త్వరగా విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా పారిశ్రామిక అభివృద్ధి సాధ్యమ వుతుందని, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. అదే విధంగా, అమరావతిలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ఏర్పాటు చేయాలని కోరారు. ధర్మవరం, మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ వంటి ప్రముఖ చేనేత కేంద్రాలు ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎన్.ఐ.ఎఫ్.టి.క్యాంపస్ లేదన్నారు. ఈ కారణంగా అమరావతిలో ఒక ప్రత్యేక క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరారు. నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద అనంతపురం పార్లమెంటరీ నియోజక వర్గానికి సంబంధించిన అనేక ప్రతిపాదనలు కేంద్రానికి సమర్పించారు. ముఖ్యంగా, సంప్రదాయ చేనేతల కోసం ఆధునిక మగ్గాల ఏర్పాటు, చిన్న చేనేత క్లస్టర్ల అభివృద్ధి, అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణానికి కేంద్రం నుండి నిధుల కేటాయింపును కోరారు.అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేయాలని,విలేజ్, అర్బన్ హట్లను ఏర్పాటు చేసి హస్తకళలను అభివృద్ధి పరచాలని కోరారు. ముఖ్యంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని కొత్త టెక్స్టైల్ పథకాలు మంజూరు చేయాలని కోరారు.ఇప్పటికే ఆమోదితమైన ప్రాజెక్టుల నిధులు త్వరగా విడుదల చేసి, పనులు వేగంగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రిత్వశాఖను కోరారు.

## దుర్గం ప్రజల మంచి కోసం కలిసి పనిచేద్దాం

నెమకల్లు పర్యటనలో రాయదుర్గం పట్టణ అభివృద్ధి అంశాన్ని ప్రధానంగా చర్చించడం జరిగిందన్నారు. కనీసం రూ.50కోట్లు మంజూరు చేయాలని కోరగా .. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న ఆర్థిక సమస్యలతో ఒకేసారి అన్ని నిధులు ఇవ్వలేనని ఏటా కొంత చప్పున ఖర్చుపెట్టుకొనే ప్రణాళిక తయారు చేసుకొమ్మని తెలిపారన్నారు. ఆయన ఆదేశాల మేరకు దుర్గం పట్టణాభి వృద్ధికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. పట్టణంలోని అత్యంత వెనుకపడ్డ ప్రాంతంలో ఎక్కువ పనులు చేసేందుకు వీలుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది ప్రస్తుతం రూ.3కోట్లు మంజూరు చేశారని, ఏడాది ఆఖరిలో మరికొంత నిధులు తీసుకురాటానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ ఐదేళ్లలో దశల వారీగా పట్టణ అభివృద్ధి చేసుకొందామన్నారు. పట్టణ ప్రజలకు ఎంత చేసినా వారి తమపై చూపిన అభిమానానికి తక్కువే అవుతుందన్నారు. రాయదుర్గం అభివృద్ధి యజ్ఞంలో ఎవరివంతు సహకారం వారు అందించాలని కోరారు. ఆలాగే శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీలేదన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఎవరివైపు న్యాయం ఉంటే ఆవైపు పనిచేయాలని ఆదేశించారు. ఒకరి విషయంలో మరొకరు జోక్యం చేసుకోరాదని సూచించారు. దానివల్లే ఎక్కువ భాగం అనవసర వివాదాలకు కారణం అవుతున్నాయన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామన్నారు



## పిటీషన్లకు చట్టపరిధిలో న్యాయం చేయండి

పుట్టపర్తి మార్చి 24 మనం న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన పిటిషనర్లకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశం చారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ గారు ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, డీఎస్పీలు విజయ్ కుమార్, ఆదినారాయణ , లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డిపాల్గొన్నారు

# అధైర్య పడకండి...అండగా ఉంటాం







సుమారుగా 1,547 హెక్టార్లు పంటనష్టం జరిగిందన్నారు. అదేవిధంగా 1,240 మంది రైతులు సుమారుగా రు.60 కోట్ల వరకు నష్టపోవడం జరిగిందన్నారు.ఈ విషయమై త్వరలో మరింత స్పష్టత వస్తుందన్నారు. పంట నష్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు. తమది రైతుల పక్షపాత ప్రభుత్వం అన్నారు. రైతన్నల కోసం ఇన్సూరెన్స్ ఇప్పటికే ప్రభుత్వమే కట్టిందన్నారు. ఇన్సూరెన్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ ఏదైతే నిర్ణయిస్తుందో దాని ప్రకారం, విండ్ ఏ వేగంతో వెళితే దాని ప్రకారం ఇన్సూరెన్స్ వస్తుందన్నారు. ఒక హెక్టార్ కు ఇన్పుట్ సబ్సిడీ గతంలో రు. 25 వేలు వచ్చేదన్నారు. ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి దానిని 35 వేలు చేశారని, ఏదైతే పంట నష్టపోయారో వారికి మొక్కల కోసం కూడా హెక్టార్ కు రు. 70 వేల చొప్పున అందజేస్తున్నామన్నారు., మొదటి సంవత్సరం రు.40 వేలు, రెండవ సంవత్సరం రు.30 వేలు అందజేస్తున్నామన్నారు. ఇన్సూరెన్స్ నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ వీలైతే అంత ఎక్కువ రావడానికి ప్రయత్నం చేస్తామన్నారు. రైతుపడే కష్టాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి బాగా తెలుసన్నారు. కనుక ఖచ్చితంగా రైతులందరికీ తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతుల బాధలు వర్ణనాతీతమని, నిరాశతో రైతులు ఆత్మహత్యలు చేసుకోరాదన్నారు. ప్రభుత్వం మీ వెంట ఉంటుందని, ఇది రైతు ప్రభుత్వం అన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, కడప జిల్లా కలెక్టర్ లు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయిలో అధికారులతో పంట నష్టాలను పరిశీలించడం జరుగుతోందన్నారు. తాము రైతుల వెంట ఉంటామని, వారికి ఖచ్చితంగా న్యాయం చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క రైతు వివరాలను, ఎన్ని చెట్లు నష్టపోయాయన్నది రాసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులు ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేసారు, ఎంత పెట్టుబడి పెట్టారు, ఎంత నష్టం వాటిల్లింది, తదితర వివరాలను రైతులతో మంత్రి అడిగి తెలుసుకున్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు అండగా ఉంటారన్నారు.సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ మాట్లాడుతూ శనివారం రాత్రి కురిసిన అకాల వర్షాల వల్ల యల్లనూరు, పుట్లూరు మండలాల్లో అరటి పంటలు నాశనమయ్యాయని, రెండు మూడు రోజుల్లో చేతికి వచ్చే పంట నాశనం కావడం చాలా బాధాకరమన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందకుండా ఉండేందుకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,రాష్ట్ర మంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే ఎస్.సవితలు రైతులను పరామర్శించారు. ప్రతి హెక్టార్ కి నష్టపరిహారం అందించే విధంగా ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. గత ఐదేళ్లలో ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. రైతులకు ఇన్పుట్స్ సబ్సిడీ 25 వేల రూపాయలు కాకుండా 35 వేల రూపాయలు ఇచ్చేలా జీవోను కూడా తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. ఉద్యాన పంటలు నష్టపోయిన రైతులకు సబ్సిడీతో పాటు ఖచ్చితంగా నష్ట పరిహారం అందించేలా చూస్తామన్నారు. విండ్ ఏ వేగంతో వెళితే దాని ప్రకారం ఇన్సూరెన్స్ అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంఐడిహెచ్ పథకం ద్వారా ప్రతి రైతుకి 70 వేల రూపాయలు మళ్లీ పంట పెట్టుకునేందుకు సాయం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నీర్జాంపల్లి గ్రామంలో పంటనష్టం జరిగి ఇద్దరు రైతులు ఆత్మహత్యా యత్నం చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. వారికి తాము అండగా ఉంటామన్నారు.జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అకాల వర్షానికి నెలకొరిగిన పంటల నష్టాలను అంచనా వేయడానికి రెవెన్యూ, ఉద్యాన అధికారులతో జాయింట్ టీంను ఏర్పాటు చేశామన్నారు. అనంతపురం జిల్లాలోని యల్లనూరు, యాడికి, పుట్లూరు మండలాల్లో 22-03-2025న భారీ గాలులు, వడగండ్ల వాన కారణంగా అరటి పంటలు దెబ్బతిన్నాయన్నారు. 406 మంది రైతులకు సంబంధించి 559.60 హెక్టార్లలో రూ. 34.91 కోట్ల నష్టం అంచనా వేసిన మేరకు ప్రాథమిక పంట నష్టం నివేదిక సమర్పించ బడిందన్నారు.2025 జనవరి 1ప్రకారం అరటి పంటకు ఇన్పుట్ సబ్సిడీ హెక్టారుకు రూ.25వేల నుండి రూ.35వేలకు పెంచబడిందన్నారు. గాలి వేగం కోసం రిస్క్ కవరేజ్ వేగంతో మారుతూ ఉంటుందన్నారు. 50 కి.మీ హెక్టారుకు 29,850 రూపాయలు, 60 కి.మీ హెక్టారుకు 59,700 రూపాయలు, 70 కి.మీ హెక్టారుకు రూ.90,500 అందించడం జరుగుతుందన్నారు. 24 గంటలలో పంట నష్టం అంచనాలను రూపొందించడం జరుగుతుందన్నారు. నష్టపోయిన రైతులకు ఉద్యాన శాఖ పరిధిలో ఎంఐడిహెచ్ పథకం కింద కొత్తగా అరటి తోటలను నాటుకునేందుకు రు.70 వేల చొప్పున హెక్టార్ కు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నీర్జాంపల్లి గ్రామంలో పంటనష్టం జరిగి ఇద్దరు రైతులు ఆత్మహత్యాయత్నం చేసుకోగా, రైతుల కుటుంబ సభ్యులను జాయింట్ కలెక్టర్ పరామర్శించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, కడప జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి, పులివెందుల ఆర్డీఓ చెన్నయ్య, ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, తహసీల్దార్ రాజ, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, స్థానిక నాయకులు, ఆయా శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ వినుతలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**పుట్టపర్తి, మార్చి 24 మనం న్యూస్ :** ప్రతివారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి లబ్దిదారుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధ్యక్షతన ప్రజల నుండి 227అర్జీలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారథి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ప్రజలనుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచి స్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు అన్ లైన్లో నమోదు, అక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం-227 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కారించబడాలన్నారు. ఈ వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చిపరిష్కారానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు అన్ లైన్ లో నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. సోమవారం వచ్చిన అర్జీలు కొన్ని ఇలా ఉన్నాయి...పెనుగొండ మండలం, బోయపేటకు చెందిన బి సునీత నేను ఆశ వర్కర్ 2014 నుండి 2022 గా పని చేశాను. నా అనారోగ్య కారణాల వల్ల నేను డ్యూటీకి హాజరు కాలేదు. ప్రస్తుతం నేను ఆరోగ్యంగా ఉన్నాను. నాకు ఆశ వర్కర్ పోస్టు మంజూరు చేయవలసిందిగా వినతుల అంద జేశారు. చిలమత్తూరు మండలం, టేకులోడు గ్రామానికి చెందిన జి ఆదెప్ప అను నేను గ్రామ పొలం సర్వే నంబర్ 115-14,115-7 రెండు ఎకరాల తొమ్మిది సెంట్లు భూమి ఉన్నది. నా తమ్ముడు నన్ను మోసం చేసి రిజిస్ట్రేషన్ కార్యాలయం నందు నా భూమిని భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. తమ్ముడికి వన్ బి మంజూరు చేయకూడదని వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ జేడీ పద్మావతి, ఏపియం ఐపిఐపిసుదర్శన్,ల్యాండ్ సర్వే ఏ డి విజయశాంతి భాయ్ యల్ డి యం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి,డి సిపిఎ ఓ శివేంద్ర నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఈ మల్లికార్జునయ్య, జెడ్ ఎమ్ సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డిఎంఅండ్‌హెచ్ ఓ, ఫిరోజ్‌బేగం ,ఐసిడిఎస్ పిడిస్కిల్‌డెవలప్‌మెంట్ అధికారి హరి కిరణ్,పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద ఎస్‌సిపిఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారిసహదేవ,ఆర్అండ్‌బిఎస్‌సి ఈ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులు నాణ్యతగా పరిష్కరించాలి

– అకాల వర్షాలుతో నష్టపోయిన పంటల అంచనా నివేదికలు త్వరితగతిన తయారు చేయాలి – జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 24 మనం న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, ఆనంద్,రామ్మోహన్ డిఎం సివిల్ సప్లై అధికారి రమేష్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 419 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే శనివారం సాయంత్రం ఉమ్మడి అనంతపురం జిల్లా నందు అకాల వర్షాలు వడగళ్ల వానతో జిల్లాలో అనేక చోట్ల ఉద్యానవన పంటలు నష్టం వాటిల్లిందని ముఖ్యంగా చేతికొచ్చిన అరటి పంటను రైతులు కోల్పోవడం జరిగిం దని ఈ విషయమై జిల్లాకు చెందిన ఇద్దరు రైతులు ఆత్మహత్యా యత్నం చేసుకున్నారని, ఈ విషయమై ముఖ్యమంత్రి అకాల వర్షాల వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతుల్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నదాతలు ఎవరు ఆందోళన చెందొద్దని రైతులకు భరోసా కల్పిం చడం జరిగిందని అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఉద్యా నవన, వ్యవసాయ, సిరికల్చర్,రెవిన్యూ అధికారులు సమన్వ యం చేసుకొని పంట నష్టాన్ని అంచనా వేసి వెంటనే నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, అవసరము న్నచోట్ల సచివాలయ సిబ్బందిని, వీఆర్వోలను, అగ్రికల్చర్ అసిస్టెంట్లను తదితర సిబ్బందిని ఈ పనులకు ఉపయోగించుకోవాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని వారికి అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుం దని వారిలో భరోసా కల్పించాలని అన్నారు. ఈకేవై సీ ప్రక్రియలో బొమ్మన హల్లు, తాడిపత్రి,అనంతపురం, వజ్ర కరూర్, కనేకల్లు, రాయదుర్గం, బెలుగుప్ప వెనుకబడి ఉన్నాయని ఈ మండలాల వారు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో జడ్పీ సీఈఓ రామ చంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వ రమ్మ, హౌసింగ్ పిడి సైలజ, ఎల్డిఎం నర్సింగరావు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజ నేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి నాగ మణి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డ్వామా పీడీ సలీమ్ భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సర్వే ఏడి రూప్ల నాయక్, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డీసీఓఅరుణకుమారి,కలెక్టరేట్ఏఓ అలెగ్జాండర్, పిజి ఆర్ఎస్తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెం డెంట్ లు,ఆయాశాఖలజిల్లాఅధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భూ కుంభకోణంలో కీలకపాత్ర పోషించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

– గిరిజన సంఘాలు, బాధిత రైతులు, వామపక్షాలు నేతలు కలెక్టర్‌కు వినతి పత్రం



**పుట్టపర్తి మార్చి 23 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ తహసీల్దార్ ధర్మవరం ఆర్‌డీఓ భూ కుంభకోణంలో కీలక పాత్ర పోషించారని గిరిజన సంఘాలు, బాధిత రైతులు, వామపక్షాలు నేతలు ఆరోపించారు. ముదిగుబ్బ ఎంపీపి గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ భూ దందాకు సహకరించి, లక్షల రూపాయల అవినీతి లావాదేవీలకు పాల్పడ్డ అధికారులపై సిఐడివిచారణజరిపించి,వెంటనేసస్పెండ్‌చేయాలనిడిమాండ్ చేశారు. బ్రాహ్మణ పల్లి తాండ గిరిజన కుటుంబాలకు చెందిన దాదాపు 150 ఎకరాల భూమిని కబ్జా చేయడమే కాకుండా, రెవిన్యూ అధికారులు మాఫియాకు సహకరించడం తీవ్రంగా ఖండించదగిన విషయం అని సీపీఐ, ఇతర గిరిజన సంఘాలు నాయకులు పేర్కొన్నారు. ఈ భూ దందాను నిరసిస్తూ గిరిజన సంఘాలు, రైతులు, సీపీఐ నేతలు, ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులు కలిసి పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం వద్ద ముట్టడి నిర్వహించారు. నిరసన సమయంలో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. కలెక్టర్ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన రైతులను పోలీసులు అడ్డుకోవడంతో, చివరికి 30 మంది రైతులు, గిరిజన సంఘాల నేతలకు కలెక్టర్‌ను కలిసే అవకాశం కల్పించారు. సీపీఐనాయకులు,ఇతరవామపక్షాలుగిరిజనసంఘాలనేతలు ప్రభుత్వానికిగట్టిగా హెచ్చరిస్తూ,బాధ్యులపైకఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ముదిగుబ్బ తహసీల్దార్, ధర్మవరం ఆర్‌డీఓలను సస్పెండ్ చేసి, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని రైతులు, గిరిజన సంఘాల నాయకులు,విపక్షనేతలుడిమాండ్‌చేస్తూ వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

## గోరంట్ల బస్టాండ్ సర్కిల్‌లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

– అనారోగ్యంతో బాధపడుతున్న ఆటో కార్మికునికి సిఐ బోయ శేఖర్ ఆర్థిక సహాయం



**గోరంట్ల మార్చి 24 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణంలో బస్టాండ్ సర్కిల్ లో గోరంట్ల ఆటో యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలోఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోరంట్ల సీఐ బోయ శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ బోయ శేఖర్ మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్న ఈ వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామని, ఇక్కడికి వచ్చి వెళ్లే ప్రయాణికులకు, సామాన్య ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండటానికి ఇది దోహదపడుతుందని, ఆటో యూనియన్ సభ్యులకు ఇలాంటి ఆలోచన రావడం చాలా గొప్ప విషయమని,ఎండకాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చినందుకు అభినందించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున చిన్నారులు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల నుద్దేశించి మాట్లాడుతూ ఆటో వాళ్లందరూ తగిన జాగ్రత్తలు తీసుకుని ఆటోలు నడపాలని, ఎక్కువ లోడుతో వెళ్లకూడదని మరియు ఓవర్ స్పీడ్‌తోఆటోలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలనితెలిపారు. ఈసందర్భంలోఆటో యూనియన్ సభ్యులుమా తోటిఆటో డ్రైవర్ కు ఆరోగ్యం బాగోలేదని తెలిపిన వెంటనే పెద్ద మనసుతో స్పందించినావంతుగా5000 రూపాయలు ఇస్తానని తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసినందుకు తోటి డ్రైవర్లు సిఐ శేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు

## మురహార భౌతికకాయంకు పూలమాల వేసిన వాల్మీకి సంఘంఅధ్యక్షులు బండి కిష్టప్ప



**రాయదుర్గం మార్చి 24 మనంన్యూస్ :** నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప, ఆ సేవా సంస్థ నాయకులతో కలిసి ప్రధానోపాధ్యా యులు మురహార (వయస్సు 62)మృతదేహాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. సోమవారం రాయదుర్గం పట్టణం సెయింట్ పాల్స్ పాఠశాల ఏరియాకు చెందిన ఉపాధ్యాయుడు గుమ్మగట్ట మండలం గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఆకస్మిక మరణం చెందారు. ఆయన మరణించిన సమాచారం అందుకున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు, మిత్రులతో కలిసి మృతుడు స్వగృహం కు చేరుకొని నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు. స్నేహశీలి, మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి, ఎలాంటి గర్వం లేని విద్యావేత్త ఉపాధ్యాయుడి అకాల మరణం తమకెంతో బాధ కలిగిస్తోందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను కలుసుకొని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలోఆ సేవా సమితి సభ్యులు సిద్ధలింగప్ప, పైతోట ముత్తప్ప, లాలప్ప, మిత్రులు న్యాయవాది సూర్యాజాన్సన్, గొల్ల గోపాల్, గాజుల భీమరాజులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత



**కనేకల్ మార్చి 24 మనంన్యూస్ :** క్షయ వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత అని వైద్యులు హర్షవర్ధన్ పేర్కొన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు అక్కడి వైద్యులు ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం ను నిర్వహించారు. ఈ మేరకు ఫ్లెక్సీ చేతబట్టి క్షయ వ్యాధి నిర్మూలనపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు వారాల నుంచి దగ్గు,జ్వరం బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉన్నవారు తప్పకుండా వైద్యున్ని సంప్రదించాలన్నారు. రోగులు లక్షల్లో వ్యాధి బారిన పడుతూ లక్షల సంఖ్యలో మరణిస్తున్నారని భారత ప్రభుత్వం దీని నిర్మూలనకై ఈ కార్యక్రమాన్ని ఉదతం చేసిందని అన్నారు. చేయ వ్యాధిని అంతమొందిద్దాం అనే నినాదాలతో భారత దేశాన్ని క్షయ వ్యాధి రహిత చేయడానికి అనేక ప్రణాళికలో సిద్ధం చేసారు. ఈ మేరకు క్షయ వ్యాధి అనగా ఏంటి, క్షయ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయి, వాటి లక్షణాలు, ఎలా నివారించవచ్చు, తీసుకుని జాగ్రత్తలు పలు అంశాలను వివరించారు. కావున క్షయవ్యాధి నిర్మూలన ప్రతి ఒక్కరి కర్తవ్యమని దీనిని అరికట్టేందుకుప్రతిఒక్కరు భాగ్యస్వామి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులుహర్షవర్ధన్, సిబ్బంది, సిద్దేశ్వరి, ఆశ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**ఓడి చెరువు, మార్చి 24,మనంన్యూస్:** స్వచ్ఛభారత్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి కుల్లాయిపు ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ మండల కన్వీనర్ కుళాయిప్ప మాట్లాడుతూ పంచాయతీ, స్వచ్ఛభారత్ కార్మికులు కు పెండింగ్‌లో ఉన్న 8 నెలలు జీతాలు ఇవ్వాలని, పని భారం తగించాలి, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మికులు పై రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. అక్రమ తొలగింపు ఆపాలని,కార్మికులును ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని కార్మికులుకు గ్రాడ్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఆంజనప్ప,గంగులప్ప, లక్ష్మీదేవి,నిర్మల శ్రావణి, నాగమ్మ,సాలెమ్మ,భాగ్యమ్మ, ఓబుళమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపం

స్పందన కార్యక్రమానికి ఇద్దరు అధికారులు హాజరు.

11:00గంటలైన కానరాని అధికారులు



**శెట్టూరు మార్చి24 మనంన్యూస్ :** ప్రజా సమస్యలపరిస్కారం కోసం మండలకేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో ప్రతీ సోమవారంస్పందన కార్యక్రమం ఏర్పాటు చేస్తారు ఏకార్యక్రమనికి18శాఖల అధికారులు హాజరు కావాల్సివుంది అయితే మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి సోమవారం11:00గంటలైన కేవలం తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి హౌసింగ్ ఏఈ ప్రసాద్ ఈ ఇద్దరు మాత్రమేహాజరైనారు. ఈ నిర్లక్ష్యానికి కారణం ఎవరు అని ప్రజలు ఒకరికొకరుగుసగుసలు గుప్పిస్తున్నారు. సమస్యలుచెప్పుకొందామని కార్యాలయానికి వచ్చిన ప్రజలువెనుదిరిగారు.ప్రతీ వారం ఇదేతంతుజరుగుతున్నా పట్టించుకొనాల్సిన ఉన్నతాధికారులు నిద్రపోతున్నారంటూ ప్రజలు వాపోతున్నారు.మండల కేంద్రంలో ఉన్న వివిధ శాఖల అధికారులపై ఉన్నతాధికారులు సరైనచర్యలు తీసుకోక పోవడమే ఈ నిర్లక్ష్యానికి కారణం అని అక్కడి ప్రజలు తీవ్ర నిరాశవ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నదికారులు స్పందించి ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ కార్యక్రమానికి మండల అధికారులు హాజరైయ్యేలా చొరవచుపాలని మండల ప్రజలు కోరారు..

## ఆన్లైన్ బెట్టింగ్లతో జీవితాలను పాడు చేసుకోవద్దు

- క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు పై ప్రత్యేక నిఘ
- బెట్టింగ్ పాల్పడి కుటుంబాన్ని రోడ్డుకు లాగొద్దు
- ఎస్ఐ గౌస్ మహమ్మద్ భాష



**గార్లదిన్నె మార్చి 24 మనంన్యూస్ :** ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, యువత ఆన్లైన్ బెట్టింగ్స్, గేమింగ్ యాప్లకు బానిసలై, జీవితాలను పాడు చేసుకోవద్దని ఎస్ఐ గౌస్ మహమ్మద్ భాష పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఎస్ఐ గౌస్ మహమ్మద్ భాష మాట్లాడుతు...శాస్త్ర సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న నేటి తరుణంలో తేలికగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడి, అప్పులు చేసి, వారి జీవితాలను అర్ధాంతరంగా ముగించుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం దేశంలో నడుస్తున్న ఐపిఎల్ సీజన్ కు సంబంధించి మన ప్రాంతంలో ఎవరైనా యువకులు బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ఆన్లైన్ బెట్టింగ్లను ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు, అక్రమ బెట్టింగ్ యాప్ లను సామాజిక మద్యమాల్లో ప్రచారం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బెట్టింగ్లకు సంబంధించిన సమాచారము ఏదైనా ఉంటే తక్షణమే పోలీసులకు అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సైబర్ నేరాల పట్ల మహిళలు వృద్ధులు, చిన్నారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైన వారు 1930 టోల్ ఫ్రీ నెంబర్కు సమాచారం అందించాలని అయన కోరారు. వినోదం కోసమే క్రికెట్ చూడాలని,బెట్టింగ్ వైపు ప్రజలు మగ్గుచూపుకూడదని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

**శెట్టూరు మార్చి 24 మనంన్యూస్ :** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లుతహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి అన్నారు. మండల కేంద్రంలోనిస్థానిక బస్టాండ్లో సర్పంచ్ ఉరాల కుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రంఏర్పాటుచేశారు.ఈసందర్బంగాటీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎండలు విపరీతంగాఉన్న కారణంగా వేసవికాలంపూర్తి అయ్యేవరకు చలివేంద్రంలోప్రతిరోజు ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరునుఅందించనున్నట్లు వారు తెలిపారు. తహసీల్దార్ చేతుల మీదుగా చలివేంద్రాన్నిరిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు



# రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

- నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి - గత వైసీపీ పాలనలో రైతులకు పెద్దపీట- అనంతపురం వైస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి



**అనంతపురం క్రైమ్ మార్చి 24 మనంన్యూస్ :** యల్లనూరు మండలం నీర్జాంపల్లి గ్రామానికి చెందిన వెంగప్ప, లక్ష్మీనారాయణ రైతులు కొతకొచ్చిన పంట అకాల వర్షానికి నెలపాలవడంతో నిన్నటి రోజు మనస్తాపం గురై ఆత్మహత్యాయత్నం చేసుకున్న విషయం తెలిసిందే....షయం తెలుసుకున్న ఆలూరు సాంబ శివారెడ్డి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతులను పరామర్శించారు.మీడియాతో మాట్లాడుతూగత వైసిపి పాలనలో రైతులను ప్రభుత్వం ఆదుకుంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కనీసం రైతులను పట్టించుకున్న పాపాన లేదు. ఆత్మహతాయత్నానికి పాల్పడిన రైతులు లక్షలు పెట్టుబడితో 20 ఎకరాల్లో పంట వేస్తే అకాల వర్షాలకు చేతికి వచ్చిన పంట నేలమట్టం కావడంతో ఆవేదనతో ఆత్మహత్యాయత్నం చేసుకుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు సచివాలయాల్లో ఆర్బికేలను ఏర్పాటు చేసి రైతన్నలకు కష్టాలు వస్తే వెంటనే అధికారులు వెళ్లి ఎప్పటికప్పుడు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి పదిరోజుల వ్యవధిలోనే పంట నష్టం పరిహారం అందించాం. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతన్నల కష్టాలను తీర్చకుండా గాలికి వదిలేసింది. రైతులకు భరోసా ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందింది. ఇప్పటికైనా కూటం ప్రభుత్వం రైతులను ఆదుకొని నష్టపోయినరైతులకువెంటనేనష్టపరిహారం అందించాలనిడిమాండ్చేశారు.కూటమిప్రభుత్వం మాటలు చెప్పకుండా వారికి జరిగిన పంట నష్టానికి వారం రోజుల్లో పంట నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇప్పుడు ఆదుకుంటే రాబోయే రోజుల్లో రైతన్నలు ఇలాంటి ఆత్మహత్యాయత్నాలకు పాల్పడకుండా ఉంటారు.

# క్షయ వ్యాధిని అంతం చేద్దాం







**రాయదుర్గం మార్చి 24 మనం న్యూస్ :** ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ సందర్భంగా సోమవారం అనగా 24 మార్చి 2025వ తేదీన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా నందు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. మెర్స్ట్నన సుధ,టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.రమేష్ మాట్లాడుతూ టీబీ ని అంతం చేద్దాం టీబీ ఓడిపోతుంది దేశం- గెలుస్తుంది అనే నినాదంతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో ర్యాలీని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి పాత బస్టాండ్ ఆవరణ వరకు చేపట్టి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం టీబీ ల్యాబ్ సూపర్వైజర్ ఎమ్. కె.సత్యనారాయణ మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్ధారణ వ్యక్తి క్రమం తప్పకుండా మందులు వాడటం వలన వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చునని అన్నారు. నిక్షయ్ పోషణ యోజన (ఎన్ పి వై )పౌష్టికాహార నిమిత్తం ప్రతినెలకు వెయ్యి రూపాయల చొప్పున 6 నెలలకు గాను రూ.6 వేలు ప్రభుత్వం సహాయం అందిస్తుందని టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి.శ్రీకాంత్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపర్ఇండెంట్ డా.మెర్స్నిన సుధ, టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.రమేష్ ,యూపీహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశ్వంత్ రాజ్, హొమియో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగజ్యోతి ,నర్సింగ్ సూపరింటెండ్ రమణమ్మ టీబీ సిబ్బంది టీబి ల్యాబ్ సూపర్వైజర్ ఎమ్ కె.సత్య నారాయణ,టీబీ ల్యాబ్ టెక్నషియన్ ఎమ్ కె జీ.సురేష్ బాబు ,టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి.శ్రీకాంత్నాయక్ఐసిటిసి కౌన్సిలర్ కె.కృష్ణమూర్తి ఐసిటిసిఎల్ టి.అల్తాఫ్ హుస్సేన్ , హెల్త్ అసిస్టెంట్ ఎమ్.శ్రీనివాసులు,సచివాలయసిబ్బంది ఏఎన్ఎం లు ప్రమీల, విజయలక్ష్మి ,తులసి, ఆశా వర్కర్లు ,మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది,బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్లుశ్రీనివాసులు,వరప్రసాద్,ఎక్స్ రే.టెక్నీషియన్ కిరణ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం




**సింగనమల మార్చి 24 మనంన్యూస్ :** సింగనమల మండల కేంద్రంలో తరిమెలవైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ మరియు సి హెచ్ సి వైద్యాధికారి రోహినాత్ వైద్యులు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు సాధారణ వ్యక్తులతో పాటు ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో( హెచ్ఐవి డయాబెటిక్ క్యాన్సర్) ఉన్నవారికి రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నందువల్ల త్వరగా క్షయ వ్యాధి సో కే అవకాశం ఉన్నది కనుక ఎవరికైనా రెండు వారాలకి పైబడి జ్వరము దగ్గు ఆకలి తగ్గడం బరువు తగ్గడం గళ్ళలో రక్తం పడటం లక్షణాలు ఉన్న వెంటనే వైద్య సిబ్బందిని గాని ప్రభుత్వ ఆసుపత్రి కానీ సంప్రదిస్తే ఉచితంగా నిర్ధారణ పరీక్షలు చేస్తారు ఒకవేళ జబ్బు ఉన్నట్లయితే ప్రత్యేక పర్యవేషణలో డి ఓ టి ఎస్ ఆశ కార్యకర్త ద్వారా ఉచితంగా చికిత్స కూడా ఆరు నెలల ఇవ్వబడును దానితోపాటు వ్యాధిగ్రస్తునికి పోషకాహార నిమిత్తము నెలకి వెయ్యి రూపాయలు చొప్పున ఆరునెల చికిత్స పూర్తి అగువరకు ఇవ్వబడును మరియు క్షయ వ్యాధిని గుర్తించడంలోనూ చికిత్స అందించడంలోనూ ఉత్తమ సేవా ప్రతిభ కనబరిచిన నాయనవారిపల్లి ఆశా కార్యకర్త మంజుల కు బహుమతి ప్రధానం చేయడమైనది ఈ కార్యక్రమంలో తరిమెల డాక్టర్ శంకర్ నాయక్ సి హెచ్ సి వైద్యులు రోహినాథ్ చంద్రకళ టిప్పు హుస్సేన్ మరియు టిబి సూపర్వైజర్ పి హెచ్ సి సూపర్వైజర్స్ హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## కేబినెట్, అసెంబ్లీ ఎస్సి వర్గీకరణ తీర్మాణం మా పిల్లల భవిష్యత్తుకు పునాదులు

- ఎమ్మెల్యే కాలవకు శ్రీనివాసులు కృతజ్ఞతలు - హర్షం వ్యక్తం చేసిన బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి సభ్యులు



**రాయదుర్గం మార్చి 24 మనం న్యూస్ :** అసెంబ్లీ మరియు కేబినెట్లో ఎస్సి వర్గీకరణ అంశంలో ఏ1 కేటగిరిలో చేర్చి మా కులానికి సంబంధించిన జేసీ శర్మ కమీషన్ నివేదికను కేంద్రప్రభుత్వానికి పంపించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా బలగల్ల నాగయ్య మాట్లాడుతూ కుల ధృవీకరణ పత్రాలు లేక పిల్లల చదువులకు,కుల అనుసంధానమైన ప్రభుత్వ పథకాలు అందక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో జెసి శర్మ కమిషన్ నివేదికను ఆమోదించడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు, డిప్యూటి సిఎం పవణ్ కళ్యాణ్,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్,రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు,పెద్దలు ఇంత పెద్ద ఎత్తున మాకు సహకరించిన వారందరికీ అందరికీ ఆంధ్ర ప్రదేశ్ బేడా బుడగ జంగాల నాయకులు,ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బలగల్ల జమ్మన్న, పెద్ద బాలయ్య,మారేష్,సురేష్, శంకర్,వెంకీ,రవి,చిన్న జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే చేర్పులు మార్పులు చేపట్టండి

– బిఎల్ఓల సమావేశంలో తహసీల్దార్ లక్ష్మీనరసింహం



**అమరాపురం, మార్చి 24,మనంన్యూస్:** ఓటర్ల జాబితాలలో తప్పులు ఉంటే వాటిని చేర్పులు, మార్పులు చేయాల్సిందిగా అమరాపురం తహసీల్దార్ లక్ష్మీ నరసింహం తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని బిఎల్ఓలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో పేర్లు తప్పుగా ఉన్నను, తండ్రి, భర్త ల పేర్లు పొరపాటుగా ఉన్నాను ఓటర్ ఐడెంటిటీ కార్డులో పేరు ఒకరిది, ఫొటో ఒకరిది ఉన్నాను, తదితర తప్పులు ఉంటే వాటిని బిఎల్ఓలు చేర్పులు, మార్పులు చేయాలన్నారు. అదేవిదంగా ఓటర్ లిస్టు ప్యూరిఫికేషన్ డోర్ నంబర్లు తప్పుకాబడినవాటితో పాటు ఫారం 7లో మరణించిన వారి పేర్లను తొలగించాలన్నారు. కొత్తగా ఓటరు జాబితా లో చేరే వారిని ప్రోత్సాహించాలని ఆయన పలు సూచనలు, సలహాలు నిచ్చారు.ఏదిఏమైననుబిఎల్ఓచేయాల్సినపనులనుసక్రమంగా చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



# ఐపిఎల్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్సై వలి భాష



**నంబులపూలకుంట మార్చి 24 మనంన్యూస్:** శనివారం రాత్రి నుండి ప్రారంభమైన క్రికెట్ మ్యాచ్ లకి ఎవరైనా బెట్టింగులు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వలి భాష మనం విలేకరితో మాట్లాడుతూ, క్రికెట్ అభిమానులు ఆటను చూసి ఆనందించాలి గాని బెట్టింగులకు డబ్బులు పోగొట్టుకొని చేసేది ఏమీ లేక అప్పుల పాలై ప్రాణాలు కోల్పోవడం సంఘటనలు ఎన్నో మనం చూస్తున్నాం అలాగే మీ తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు ఎదగాలని ఎన్నో కలలుగంటున్న తల్లిదండ్రులకు వారిని కూడా బాధ పెట్టడం చేసుకోకూడదు. బెట్టింగులు వేసుకుని చెడిపోకూడదని కుటుంబ సభ్యులతో స్నేహితులతో ఆటను చూసి ఆనందించాలి అని యువతులకు దిశ నిర్దేశం చేశారు.

# ఈనెల 30 న ఉగాది ఉత్సవాల రథోత్సవానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆహ్వానం..

**గుంతకల్లు 24 మనంన్యూస్ :** పవిత్రమైన పుణ్యక్షేత్రం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవస్థానం ఈ నెల 30 న ఉగాది ఉత్సవాలు రథోత్సవం సందర్భంగా స్థానిక గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు ని ఆలయ ఈఓ శ్రీ మతి కె.వాణి, అనువంశిక ధర్మకర్త కె. సుగుణమ్మ,ఆలయ అధికారులు,వేద పండితులు, అర్చకులు అనంతస్వామి,చక్రవర్తి కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉగాది మహోత్సవ ఉత్సవాలకు కుటుంబ సమేతంగా రావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు వేద పండితులు పాల్గొన్నారు.



# గ్రామాలలో అభివృద్ధికి పనులు గుర్తించండి ప్రణాళికలను సిద్ధంచేయండి

– పంచాయత్ రాజ్ శాఖ డిఇఇ వెంకటేశులు



**మడకశిర, మార్చి 24,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధిలో భాగంగా వివిధ పనులు చేపట్టెందుకు ఇంజనీర్ అసిస్టెంట్లు తమ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో అవసరమయ్యే పనులు గుర్తించి నివేదికలు సిద్ధం చేయాల్సిందిగా మడకశిర పంచాయత్ రాజ్ శాఖ డి ఇఇ ఎం. వెంకటేశులు తెలిపారు. మడకశిర పట్టణంలోని పంచాయతీ రాజ్ శాఖ సబ్ డివిజనల్ కార్యాలయంలో నియోజక వర్గంలోని అసిస్టెంట్ ఇంజనీర్లుతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఇ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిల సూచనలు, సలహాలు మేరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలయందు అవసరమైన చోట సి.సి.రోడ్లు, డ్రెయిన్లు , అన్ కనెక్టెడ్ రోడ్లు, బి.టీ.రోడ్లు,రెన్యూవల్, బిటి రోడ్లు రిపేర్,క్రొత్తగా కమ్యూనిటీ భవనాలు, అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న భవనాలు,సిసి కల్వర్టు,కాంపౌండ్ వాల్ లు ఇతర పనులు పిఆర్ పరిధిలో వున్న పనులకు సంబంధించి ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తమ గ్రామ పంచాయతీ నందు అవసరమగు పనులకు సంబంధించి పనులు గుర్తించి అంచనా వేసి ప్రతిపాదనలు పంపవలసినదిగా ఆయన వివరించారు. ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మండల ఇంజనీరింగ్ అధికారులు (ఎఫ్ఏసీ)లు నివేదికలు సిద్ధం చేయాల్సిందిగా డిఇఇ వెంకటేశులు కోరారు.ఈ సమావేశంలో ఏఇలు బి.నాగన్న, విశ్వనాథ్, నియోజకవర్గంలోని ఇంజనీర్ అసిస్టెంట్స్ లు, పిఆర్ సబ్ డివిజన్ కార్యాలయ సిబ్బంది సిగ్బత్ ఉల్లా,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో ప్రపంచ క్షయ దినోత్సవ ర్యాలీ

– ప్రారంభించిన డిప్యూటీ డి.ఎమ్.అండ్.హెచ్.ఓ సెల్వియా సాల్మాన్




**ధర్మవరం మార్చి 24 మనంన్యూస్ :** ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలో ర్యాలీ జరిగింది.ర్యాలీని డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి సెల్వియా సాల్మాన్ ప్రారంభించారు. పట్టణంలోని వైద్యులు, సిబ్బంది ర్యాలీలో పాల్గొని క్షయ వ్యాధి నిర్మూలన గురించి అవగాహన కల్పించారు. అనంతరం సేల్వియా సాల్మాన్, టీవీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంకలు మాట్లాడుతూ క్షయ ఒక అంటూ వ్యాధియని, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, క్షయ క్రిములు గాలి ద్వారా వ్యాపిస్తాయని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు, గల్ల పడడం, బరువు తగ్గుట ,ఆకలి లేకపోవడం తదితర లక్షణాలు క్షయ వ్యాధి అని గుర్తించాలన్నారు. అటువంటివారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఖరీదైన మందులను ఉచితంగా ఇవ్వడం జరుగుతోందన్నారు. క్షయరోగికి చికిత్స కాలములో ప్రతినెల రు.వెయ్యి చొప్పునఖాతాలోజమ పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ అస్పత్రి సూపర్డెంట్డాక్టర్మాధవి,దర్శనమలమెడికల్ఆఫీసర్డాక్టర్ పుష్పలత,డాక్టర్. శ్వేత,టీబీ యూనిట్ సూపర్వైజర్లు క్రిష్టప్ప, రహమత్ భాష, ఎరికిలప్ప, బాలాజీ నాయక్,ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

# వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారం

ఎంపిపి రేణుక కామరాజ్.సర్పంచ్ నరసింహమూర్తి



**అగళి,మార్చి 24 మనంన్యూస్ :** వేసవికాలం ప్రారంభమైనందువల్ల మండలంలోని కోడి పల్లి పంచాయతీ గ్రామాల్లో ఎలాంటి నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఎంపీపీ రేణుక కామరాజ్, సర్పంచ్ నరసింహమూర్తి పేర్కొన్నారు. ఇందులో భాగంగా జంగమరనపల్లి ముక్కడంపల్లి గ్రామంలో త్రాగునీటి ఎద్దడి తీర్చడానికి నూతనంగా తవ్వించిన బోరుబావులకు సోమవారం ముక్కడంపల్లిలో త్రీఫేస్ మోటార్ పంపుసెట్ జంగమరణపల్లిలో సింగిల్ ఫేస్ మోటర్ పంపుసెట్ బిగించి ప్రజల దాహార్తి తీర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి ప్రారంభంలోనే ఎండలు ఎక్కువగా ఉండడంవల్ల రానున్న మూడు నెలలు మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలిపారు. గ్రామాలలోఎక్కడ నీటి సమస్య ఉన్నా తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పంచాయితీ కార్యదర్సులు తరుచూ గ్రామాల్లో పర్యటించాలని తెలిపారు. దీంతో ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశ ముంటుందని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కారమే ప్రాధాన్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంపీపీ రేణుక కామరాజ్, స్థానిక సర్పంచ్ నరసింహమూర్తి, కోడి పల్లి పంచాయతీ టీడీపీ కార్యకర్తలు, పంచాయితీ కార్యదర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆమడగూరులో ఘనంగా పద్మశ్రీ మందకృష్ణ, కూటమ నాయకులకు పాలాభిషేకం

– ఎస్సీ వర్గీకరణ చారిత్రక ఘట్టం – కూటమి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల ఎమ్మార్పీఎస్ నాయకులు



**అమడగూరు మార్చి 24.మనం న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో కల్పించిన 15 శాతం రిజర్వేషన్ ఫలాలు ఎస్సీలోని 59 ఉప కులాలకు సమానంగ దక్కాలంటే ఎస్సీ వర్గీకరణతోనే సాధ్యమని మందకృష్ణ మాదిగ గారు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ని స్థాపించి, 30 సంవత్సరాలు సుదీర్ఘ ఉద్యమాలు, పోరాటాలు చేసిన ఫలితంగానే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యమైయిందని వక్తులు కొనియడరు. ఎమ్మార్పీఎస్ మూడు దశబ్దాదల నుండి నిర్విరామంగ ఉద్యమాలను, త్యాగలను, గుర్తించిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రత్యేక చొరవచూపడం వల్ల, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రలకు అప్పగిస్తూన్నట్లు సుప్రీం కోర్ట్ ధర్మసానం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ గారి నేతృత్వం లో తీర్మానిచారు. తీర్పు వెలువడిన 2 నెలలలోనే ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు ఆదేశాలతో రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా ద్వారా ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేసారు. కమిషన్ సభ్యులు రాష్ట్రం మొత్తం పర్యటించి ప్రజల అభిప్రాయాలును సేకరించి మిశ్రా అధ్యక్షతన ప్రభుత్వానికి నివేదిక అంద చేసారు. నివేదికలో మెజారిటీ సభ్యులు ఎస్సీ వర్గీకరణ జరిగితేనే 59 ఉప కులాలకు రిజర్వేషన్లో సమ న్యాయం జరుగుతుందని అభిప్రాయం పడ్డారు. మెజారిటీ ప్రజల అభిప్రాయాని పరిగణలోకి తీసుకొన్న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఏక గ్రీవంగా తీర్మానించడం జరిగింది. దశబ్దాల ఎస్సీ వర్గీకరణ కళను నెరవేర్చి భవిషత్తు తరాల బంగారు భవితకు బాటలు వేసిన సందర్భంగా, అమడగూరు మండల కేంద్రంలోని స్థానిక బస్టాండులలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తప్పెట్ల చేతబూని బస్టాండ్ ప్రాంతంలో ఘనంగా సంబరాలు నిర్వహిం చారు.ఎమ్మార్పీఎస్ ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ, గౌరవ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ గార్ల చిత్ర పటాలకు పాలభిషేకం చేసి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియ చేసారు. తధానంతరం ఎమ్మార్పీఎస్ ఎం ఈ ఎఫ్ నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు, మండల ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షబ్బీర్, ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు, ఏ రామాంజనేయులు, ఉపాధ్యక్షులు ఏ అంజనప్ప, గౌరవ అధ్యక్షుడు టి నాగభూషణ్ ప్రధాన కార్యదర్శి బి రామకృష్ణ, గౌరవ సలహాదారుడు కే గంగాద్రి,బిజెపి మండల అధ్యక్షుడు వేమనారాయణ,మాజీ మండల కన్వీనర్ సురేందర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి ఎమ్మార్పీఎస్ నాయకులు నామాల.రామాంజనేయులు నామాల.నాగరాజు గంగులప్ప ఉత్తన్న యువసేన మండల అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు రవిచంద్ర నాగేంద్ర, రామంజి,ఎం నరసింహులు, రమణ, బిజెపి టిడిపి జనసేననాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనపథం తనిఖీ

- తహసీల్దార్ లక్ష్మీనరసింహం



**అమరాపురం, మార్చి 24,మనంన్యూస్:** అమరాపురం మండలం, పంచాయతీ కేంద్రమైన నిద్రగట్ట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్నం భోజన పథకంను సోమవారం తహసీల్దార్ లక్ష్మీనరసింహం అకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనంను ఏజెన్సీవారు మెనూ ప్రకారం భోజనాలు పెడుతు న్నారా అంటూ ఆరా తీశారు. విద్యార్థులకు వండిపెట్టిన సాంబార్, అన్నం నాణ్యతను తహసీల్దార్ పరిశీణించారు. అనంతరం స్థానిక సర్పంచ్ తో కలసి విద్యార్థుల జతలో ఆయన కూడా భోజనం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్నం భోజన పథకం ద్వారా నిర్వాహకులు పరిశుభ్రతతో కూడిన, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాల్సి ందిగా తహసీల్దార్ పలు సూచనలు, సలహాలునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి కోసం కేతిరెడ్డి కాలనీ వాసుల ధర్నా




**ధర్మవరం మార్చి24 మనంన్యూస్ :** తాగు నీటి కోసం పట్టణ శివార్లలోని కేతిరెడ్డి కాలనీ ఎల్.4 నివసిస్తున్న 70 కుటుంబాలవారు సోమవారం రోడ్డుపై బైటాయించి ఆందోళన నిర్వహించారు.గత రెండు నెలలుగా తాగునీరు రాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదు.దీనితో ధర్మవరం-చెన్నేకొత్తపల్లి ప్రధాన రహదారిలో వందలాది మంది మహిళలు రోడ్డు పై బైటాయించి రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, ధర్నా నిర్వహిస్తున్న మహిళలతో ఎంత నచ్చజెప్పిన వారు వినకపోవడంతో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, డి.ఈ. వీరేష్ లకు ఫోన్ ద్వారాసమాచారంఅందించడంజరిగింది.దీనితోహుటాహుటినధర్నా ప్రదేశానికి చేరుకున్న మునిసిపల్ అధికారులు ఆందోళన చేస్తున్న మహిళలకు నచ్చ చెప్పడానికి ప్రయత్నించారు.అయినప్పటికీ ఆందోళనకారులు తమ ఆందోళన విరమించకపోగా తమను ఎవరూ పట్టించుకోవడం లేదంటూ అధికారులను నిలదీశారు. వెంటనే చర్యలు తీసుకుంటామని, నీటి సమస్య పరిష్కరిస్తామని మునిసిపల్ కమిషనర్ హామీ ఇవ్వడంతో మహిళలు ధర్నా విరమించారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ బి పడాయి పై శిక్షణ ప్రారంభం

ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిటిసి ఉమేష్ -సూపర్వైజర్ కే లీలావతి

**అగళి,మార్చి 24 మనం న్యూస్ :** సోమవారం నుంచి మూడు రోజులు పాటు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ బి పదయి భి పై శిక్షణ తరగతులలో భాగంగా సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి రోజు శిక్షణ తరగతులు ప్రారంభించి నిర్వహించినట్లు ఐసీడిఎస్ సూపర్వైజర్ లీలావతి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి ఉమేష్ పాల్గొని ప్రారంభించారు.సోమవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ పిల్లల పోషణ పౌష్టికాహారం పిల్లల చదువు వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు ఉదయం 8.30 గంటలకు ప్రారంభమైన శిక్షణ తరగతులు సాయంత్రం 6 గంటల వరకు జరిగిందని ఈ శిక్షణ తరగతులకు మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు హాజరైనట్లు తెలిపారు.



## భూములు రీ సర్వే పథం అర్హులైన రైతుల పాలిట వరం

- సర్వే అధికారులు వారి బృందంనకు సహకరించండి - నిద్రగట్టలో రెండవ విడత రీ సర్వే ప్రారంభం భారీ ర్యాలీ - తహసీల్దార్ లక్ష్మీనరసింహం





**అమరాపురం, మార్చి 24,మనంన్యూస్:** అమరాపురం మండలం, నిద్రగట్ట గ్రామంలో సోమవారం రెండవ విడత రీ సర్వే కార్యక్రమాలను ప్రారంభించినట్లు తహసీల్దార్ లక్ష్మీ నరసింహం తెలిపారు. భూ రీ సర్వే పట్ల రైతులకు అవగాహన కల్పించే దానిలో భాగంగా రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్, సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు. అదేవిదంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేలో భాగంగా రెండవ విడత జాబితాలో అమరాపురం మండలంలోని నిద్రగట్ట గ్రామంలో రీ సర్వే ప్రారంభించడం జరుగుతుందన్నారు. రీ సర్వే పట్ల ప్రజలకు అవగాహన సభ నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు రీ - సర్వే జరుగు సమయంలో రైతులు అందుబాటులో ఉండి సర్వే బృందాలకు తమ దగ్గరఉన్న భూ హక్కు పత్రాలు చూపించి ముందుండి సర్వే చేయించుకోవలసినదిగా ఆయన కోరారు. తెలియచేశారు,రీ సర్వే పథకం రైతుల పాలిట వరం అన్నారు. భూములు రీ సర్వే ద్వారా ఎలాంటి సర్వే ఫీజులు గాని, ఇతరాత్ర ఖర్చులు లేకుండా సర్వేద్వారా సబ్ డివిజన్ చేయించుకునేందుకు ఎంతగానో దోహద పడుతుందన్నారు. భూములను ఎవరైతే సాగుచేస్తున్నారో వారికి మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిదంగా ఒకే సర్వే నంబర్ పై డబుల్ పాస్ బుక్ ఉన్న రైతులు ఈ భూ రీ సర్వే ద్వారా పక్కాగా ఎవరు అన్నది తేల్చడం, నిర్ణయించడం కావున ప్రతి ఒక్కరు సర్వే అధికారులకు, వారి బృందంనకు తమవంతు బాధ్యతగా సహకరించాల్సిందిగా తహసీల్దార్ లక్ష్మీ నరసింహం కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమతి రాధమ్మ లోకేష్,రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్, రాంభూపాల్ రెడ్డి, మండల సర్వేయర్, పుట్టరాజు,గ్రామ కార్యదర్శి ఈరన్న, వీఆర్వో రవి కుమార్, గ్రామ సర్వేయర్లు, పృథ్వీరాజ్, నాగార్జున, నవీన్, చేతన్ రమేష్, గురు,తదితరులు గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## మా ప్రిన్సిపాల్ పై నిందలు వేయద్దండి

- ఎస్కేఎల్ఎన్ఎస్ అమృతవల్లి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు
- పోలీస్ ఉన్నతాధికారులు లోతుగా విచారణ చేయాలని డిమాండ్
- గ్రీవెన్స్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఎస్పీ కు వినతి
- ప్రిన్సిపల్ వెంకటపతిపై పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలి
- రూమర్స్ సృష్టించిన జులాయిలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



**పుట్టపర్తి, మార్చి 24 మనంన్యూస్ :** మా ప్రిన్సిపాల్ పై కొందరు ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా లేనిపోని నిందలు వేసి వీడియోతో రూమర్స్ సృష్టించి అక్రమ కేసు బనాయించారని కదిరి ఎస్.కె.ఎల్.ఎన్.ఎస్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం పుట్టపర్తి పట్టణంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్కేఎల్ఎన్ఎస్ అమృతవల్లి మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులు తల్లిదండ్రులతో హాజరై ప్రిన్సిపాల్ వెంకటపతి పై పెట్టిన కేసును కొట్టివేయాలని పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రిన్సిపాల్ విద్యార్థులతో ఎప్పుడు తప్పుగా ప్రవర్తించలేదని తెలిపారు. హెూలీ పండుగ రోజు కూడా విద్యార్థుల కోరిక మేరకే కళాశాల నిర్వహించారని, అందులో భాగంగా విద్యార్థినీలు బలవంతం చేస్తేనె హెూలీ కార్యక్రమంలో పాల్గొన్నారని సూచించారు. ఆ సందర్భంలో ఒక విద్యార్థిని చేతులు పట్టుకొని బురద గుంటలో వేయడం జరిగిందన్నారు. ఈ దృశ్యాన్ని గుర్తుతెలియని వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టి రూమర్స్ సృష్టించారని పేర్కొన్నారు. ఒకవేళ ప్రిన్సిపల్ దురుద్దేశంతో మమ్మలను తాకి ఉంటే వెంటనే విద్యార్థినీలు గాని, తల్లిదండ్రులు గాని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. కానీ మా ప్రిన్సిపల్ వల్ల మాకు ఎప్పుడేగాని ఎటువంటి ఇబ్బంది కూడా కలగలేదని చెప్పారు. ఒక తండ్రి కూతుర్ల లాంటి అనుబంధాన్ని కొంతమంది ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా తప్పు దారి పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి పోలీస్ ఉన్నతాధికారులు పూర్వాపరాలు విచారించి ప్రిన్సిపల్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని విద్యార్థినిలు కోరారు.

## నియోజకవర్గాన్ని కుదిపేస్తున్న హానీ ట్రాప్....

**లేపాక్షి మార్చి 24 మనం న్యూస్ :** మండల పరిధిలోని కొండూరు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు,ఒక మహిళ లేపాక్షికి చెందిన ఒక వ్యక్తి కలిసి డబ్బున్న వారినే లక్ష్యంగా చేసుకొని వారి ఫోన్ నంబర్లు ను సేకరించి వారికి సదరు మహిళ నుండి మొదట వాయిస్ కాల్ చేసి తర్వాత వీడియో కాల్ ద్వారా వివస్త్రంగా కాల్ చేసి ఆ వీడియో కాల్ ను రికార్డ్ చేసి ఆ వీడియోను సంబంధిత వారికి వాట్సాప్ ద్వారా పంపి బెదరి%శీ%పులకు గురిచేసి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడం వీరు నలుగురు వాటాలను పంచుకోవడం కొన్నిరోజులుగా జరుగుతుంది. వారి కార్యచరణలో భాగంగా కొన్ని రోజుల క్రితం లేపాక్షికి చెందిన ఒక వ్యక్తి ఫోన్ నంబర్ ను నింధితుల్లో ఒక్కడైన లేపాక్షి గ్రామానికి చెందిన వ్యక్తి రమేశ్ అనే వ్యక్తికి ఇచ్చి బ్లాక్ మెయిల్ చేయమని చెప్పడం అతను మహిళ నిందుతురాలు అయిన రాధ సదురు వ్యక్తికి ఫోన్ లో కొన్ని రోజులు చనువుగా మాట్లాడి తర్వాత వివస్త్రగా వీడియో కాల్ చేసి ఆ వీడియోను రికార్డు




చేసి బ్లాక్ మెయిల్ ద్వారా 1.05లక్షలు ఫోన్ పే,నగదుగా సదురు నిందితులు వసూలు చేశారు.రెండు రోజుల క్రితం బాధితునికి ఫోన్ చేసి అధిక మొత్తంలో డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో అతను స్థానిక పోలీసు స్టేషన్ నందు పిర్యాదు చేయడం వెంటనే స్పందించిన సబ్ ఇన్స్పెక్టర్ నరేంద్ర సిబ్బందితో కలిసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపులో భాగంగా కల్లూరు గ్రామ చివర్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది. ఇది ఇలా ఉంటే నిందితుల్లో ఒకడైన ధనంజయ అనే వ్యక్తి కొండూరులో పనిచేస్తున్న ఒక ప్రభుత్వ ఉద్యోగిని సైతం బెదిరింపులకు గురి చేసి 9లక్షల వరుకు రాబాట్టుకొన్నట్లు సమాచారం ఇంకను డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో అతను హిందూపురంలో పోలీసులకు పిర్యాదు చేయగా అప్పట్లో నిందితుడిని పోలీసులు తమదైన స్టైల్ లో విచారణ చేస్తే తప్పును ఒప్పుకున్నాడు డబ్బులు వసూలు చేసిన 9లక్షల్లో 4లక్షలు బాధితునికి ఇవ్వడం జరిగింది అని ప్రజలు చర్చించుకొంటున్నారు. ఆదివారం రోజున నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ విషయం పై స్పందించిన రురల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ హనీ ట్రాప్‌కి గురైన బాధితులు ఎవరైనా ఇంకను ఉన్నట్లు అయితే అలాంటి వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి దగ్గర ఉన్న సాక్ష్యాలు చూపిస్తే న్యాయం చేయడమే కాకా అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము అని తెలిపారు.

## బాధిత రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

### రైతులతో ఫోన్ లో మాట్లాడిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



**గార్లదిన్నె మార్చి 24 మనంన్యూస్ :** యల్లనూరు మండలం, నీర్జాంపల్లి గ్రామంలో ఈదురుగాలులు, అకాల వర్షాలకు జరిగిన అరటి పంట నష్టంతో దిగులుపడి ఇద్దరు రైతులు ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నారు. అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇరువురు నీర్జాంపల్లి రైతులనుఎమ్మెల్యేబండారుశ్రావణిశ్రీ పరామర్శించారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తో ఫోన్ ద్వారా చికిత్స పొందుతున్న రైతులను పరామర్శించి,ధైర్యంగాఉండాలనికోరారు. సంఘటనజరిగినవెంటనే ముఖ్య మంత్రిచంద్రబాబుఆత్మహత్యాయత్నంచేసినరైతులకు మెరుగైనవైద్యం అందించాలనిఅధికారులుకు ఆదేశించారని పేర్కొన్నారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే బండారు శ్రావణి



## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం మార్చి 24 మనంన్యూస్ :** పట్టణంలోని ఆత్మకూరు వీధిలో ఉన్న మజ్జిదే అహ్మద్ రజా (నిమ్మకాయల పీర్ల చావిడి) వద్ద భారీ స్థాయిలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని ఖాజీ మొహమ్మద్ సైఫుల్లా, బ్రెడ్ శర్మాస్, అబ్దుల్ ఖయ్యూం, హాజీ ఎం. భాష, అబ్దుల్ హమీద్, ఆడిటర్ అబుబక్కర్, అహ్మద్ హుస్సేన్, లడ్డు మొహమ్మద్ షఫీ మరియు ఇతర యువకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ విందుకు పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇఫ్తార్ విందు అనేది చాలా పవిత్రమైనది, పవిత్ర రమజాన్ మాసంలో సోదర భావాన్ని పెంపొందించేందుకు అందరూ భాగస్వామ్యులవ్వాలని, నేడు నేను ముస్లిం సోదరులతో కలిసి విందు కు హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన జనసేన నేత భవాని రవికుమార్




**అనంతపురం, మార్చి 24 మనంన్యూస్ :** అనంతపురం సంగమేష్ సర్కిల్ శ్రీరామ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ వారి ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు రామ్మోహన్, కృష్ణమోహన్ లు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన రాష్ట్ర కార్యనిర్వాహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ ప్రారంభించారు. పాదాచారులకు మజ్జిగ మంచినీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ... వేసవి కాలంలో ఎండ వేడిమిని తాళలేక ఉండే పాదాచారులకు చల్లటి మజ్జిగ, మంచి నీటిని అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు రామ్మోహన్, కృష్ణ మోహన్ లను భవాని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు తాతయ్య రాయల్, నగర ప్రధాన కార్యదర్శి కమటం వెంకటనారాయణ, ఇమామ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## నక్కలపల్లి గ్రామంలో చైల్డ్ మ్యారేజ్ కమిటీ ఏర్పాటు



**బెలుగుప్ప మార్చి 24 మనం న్యూస్ :** మండల పరిధిలోనినక్కలపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు చైల్డ్ మ్యారేజ్ కమిటీ గురించి సర్పంచ్ రామి రెడ్డి అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు ప్రాథమి కోన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాసులు మహిళా పోలీస్ హిమబిందు ఏఎన్ఎం నిర్మలాదేవి అంగన్వాడీ టీచర్లు సుధా, సావిత్రి పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహ నిరోధిక మరియు నియంత్రణ కమిటీ ఏర్పాటు గురించి మాట్లాడుతూ గ్రామ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల బాలికలకు ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండని బాలిక లకు బాల్యవివాహాలు నివారిం చడానికి మన రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని ఇందులో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో గ్రామస్థాయి, వార్డ్ స్థాయి సభ్యులు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు జిఎం ఎస్ కే ,ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు ఏడబ్ల్యూ డబ్ల్యూ పంచాయతీ కార్యదర్శితో కలిసి కమిటీఏర్పాటుచేయడంజరిగిందిఈ కార్యక్రమంలో గోవింద్ రెడ్డి, హనుమంత ఎల్. కె. కేశవరెడ్డి, కె . కేశవరెడ్డి నారాయణరెడ్డి జి. చెన్నకేశవులు, రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ విద్యార్థులు ఇన్స్పైర్ మనక్‌కు ఎంపిక



**బొమ్మనహల్ మార్చి 24 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల యందు 9వ తరగతి చదువుతున్న ఎమ్. దివ్య,జి. శృతి ఇన్స్పైర్ మనక్ నందు 2024-25 సంవత్సరం కు సంబంధించి సైన్స్ ఎక్స్పోజర్ విజిట్‌లో ఎంపిక అయినట్టు ఆ కళాశాల ఎస్ ఓ కమలమ్మ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుప్పం దగ్గరలోని అగమ్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సెంటర్‌కు ఈనెల అనగా 2025 మార్చి 25,26 ఈ రెండు రోజులపాటు జరిగే విజ్ఞాన విహారయాత్రకు ఎంపిక కావడం జరిగింది. పాఠశాల నుండి 2024 -25 సంవత్సరానికిగాను ఎంపిక కావడం పట్ల అక్కడి ఉపాధ్యాయులు, విద్యార్థులు వారిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## రాంచరణ్ పుట్టినరోజు సందర్భంగా.. దేవాలయంలో ప్రత్యేక పూజలు

**అనంతపురం, మార్చి24 మనంన్యూస్ :** గ్లోబల్‌స్టార్ రాంచరణ్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా రవణం స్వామినాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర చిరంజీవియువత అధ్యక్షులు భవాని రవికుమార్ సూచనల మేరకు రాంచరణ్ యువశక్తి ఫౌండర్ శివచెర్రి, ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇమాం హుస్సేన్ఆధ్వర్యంలోసోమవారంనగరంలోనికోర్టురోడ్డులోఉన్న వరదాంజనేయ స్వామిదేవాలయంలోప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమాం హుస్సేన్ మాట్లాడుతూ.. భవిష్యత్‌లో రాంచరణ్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని దేవున్ని ప్రార్థించారు. కార్యక్రమంలో సీనియర్ చిరంజీవి అభిమాన సంఘం నాయకులు చంద్రమౌళి, కాయగూరల లక్ష్మీప్రసాద్, షామీర్, జెకె రమేష్, రామ్ చరణ్ అభిమానులు శేషాద్రి, కృష్ణ, చరణ్, వెంకీ, కళ్యాణ్, కిషోర్, భరత్, కృష్ణవంశీ, వంశీ, వినయ్, జగదీష్ పాల్గొన్నారు.




## ఇఫ్తార్ విందు ఏర్పాటు



**అనంతపురం, మార్చి 24 మనంన్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని.. ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు వైసీపీ యువ నాయకులు ఆసిఫ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి యువ నాయకులు ఆసిఫ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఉపవాస దీక్షలో విరిమింపజేశారు. అనంతరం ముస్లిం సోదరులకు స్వయంగా ఆయన భోజనం వడ్డించారు. వారితో కలిసి భోజనం కూడా చేశారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ నుంచి తప్పుకున్న కొడవండ్ల నరేష్

**అనంతపురం, మార్చి 24 మనంన్యూస్ :** ఏపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న తాను వ్యక్తిగత కారణాలచేత తప్పుకుంటున్నట్లుకొడవండ్లనరేష్‌తెలిపారు. ఈమేరకుసోమవారం జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఓబుళరాజుకు లేఖను అందజేశారు. జేఏసీ అభివృద్ధి కోసం తాను శ్రమించానని,కొన్నిఅనివార్యకారణాలవల్ల జేఏసీ నుంచి వెళ్తున్నట్లు తెలిపారు. అయితే జేఏసీ నుంచి తనకెలాంటి ఇబ్బందులు లేవన్నారు. తన నిర్ణయం మేరకుఏపీఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీజేఏసీ నుంచి తొలగిపోతున్నట్లు పేర్కొన్నారు.



# క్షయ పట్ల నిర్లక్ష్యం వద్దు..



– జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్..

**పుట్టపర్తి, మార్చి 24 మనంన్యూస్** : క్షయ పట్ల నిర్లక్ష్యం వద్దు అనిజాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం" సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ, జిల్లా క్షయ నివారణ వారి ఆధ్వర్యంలో జిల్లా డిఎంహెచ్ కార్యాలయ ఆవరణ నుంచి వై . జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీని ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ క్షయవ్యాధి మనిషి లాలాజల తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఒకరికి సోకుతోంది. క్షయపై ప్రజలు ఆదమరిస్తే అధోగతి పాలయ్యే పరిస్థితులు ఉన్నాయి. లక్షణాలు ఉన్నప్పుడు నిర్లక్ష్యం వహించకుండా సరైన సమయంలో వ్యాధిని గుర్తించి మందులు వాడితే క్షయను నివారించవచ్చు. క్షయ వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన కలిగించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. క్షయ వ్యాధి లక్షణాలు,2 వారాలకు మించి దగ్గు, జ్వరం దగ్గినప్పుడు కళ్లలో రక్తం పడటంశరీర బరువులో తగ్గటంఛాతి ఎక్స్–రే లో ఏమైనా అనుమానస్పద మరకలుదీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు ఒక్క రోజు దగ్గు వచ్చిన మీ దగ్గరలో ఉన్నా కళ్ళై పరీక్షా కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని, మందులు ఇస్తారని,టిబి రోగులు 2024 నవంబర్ 10 ముందుగా గుర్తించి చికిత్స తీసుకున్న వారికి నెలకి రూ.500 రూపాయిలు చొప్పున 6 నెలల పాటు ఇస్తారు. 2024 నవంబర్ 1 తరువాత వచ్చి చికిత్స తీసుకుంటున్న రోగులకు నెలకి రూ.వెయ్యి చొప్పున 6 నెలల పాటు ప్రధాన మంత్రి నిక్షయ పోషణ పథకంలో ఇస్తారు. అనంతరం వై జంక్షన్ నందు మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది. సబికులచే జాయింట్ కలెక్టర్ ప్రతిజ్ఞ గావించారు ఈ కార్యక్రమంలో డి యం, హెచ్ ఓ డాక్టర్ ఫై రోజా బేగం , జిల్లా టిబి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ జి తిప్పయ్య,, డిఎస్పి విజయ్ కుమార్ , డాక్టర్ ప్రసాద్ రెడ్డి, ఐ యం ఏ ప్రెసిడెంట్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, డాక్టర్ వాసుదేవరెడ్డి, ధర్మవరం ఐ యం ఏఅధ్యక్షులు డాక్టర్ గాయిత్రి, టి బి మెడికల్ ఆఫీసర్, ఇతర ప్రోగ్రామ్ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరములో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రజల నుండి వినతలు స్వీకరించిన అనంతరంఈ సంవత్సర కాలంలో టిబి. వ్యాధి నివారణ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి మరియు టిబి ముక్త్ భారత కార్యక్రమం లో ఎంపికైన 29 పంచాయతీలకు అవార్డ్స్ ప్రధానం జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల ఉద్యోగస్తులకు పంపిణీ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మార్చి 24 వ తేది న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవముగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరము టిబి దినోత్సవం యొక్క అంశం ఏమనగా "అవును టిని అంతం చేయగలం.అంకితం, పెట్టుబడి, అందించు సేవలతో కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ గోడ పత్రికను ఆవిష్కరించారు.

వడదెబ్బ లక్షణాలు... తలనొప్పి, తల తిరగటం, తీవ్రమైన జ్వరం కలిగియుండటం మత్తు నిద్ర కలవరింతలు, ఫిట్స్, లేదా పూర్తి అపస్మారక స్థితి.

ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :తెలుపు రంగుగల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలి, తలకు టోపి పెట్టుకోవాలి లేదా రుమాలు కట్టుకోవాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోస్ కలిపిన నీటిని త్రాగవలెను. ఓరల్ రీహైడ్రేషన్ కలిపిన నీటిని త్రాగవచ్చును. వడదెబ్బకు గురి అయిన వారిని నీడగా ఉన్న చల్లటి ప్రాంతానికి వెంటనే చేర్చాలి.

వడదెబ్బకు గురి అయిన వారిని తడిగుడ్డతో శరీరం అంతా తుడువవలెను. ఐస్ వాటర్ బట్టను నుంచి శరీరం అంతా తుడువవలెను. శరీర ఉష్ణోగ్రత 101 – డిగ్రీస్ కంటే లోపునకు వచ్చేవరకు ఐస్ వాటర్ బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలి మరియు ఫ్యాన్ కింద ఉంచాలి.వడదెబ్బకు గురి అయినవారు సాధారణ స్థితికి రానిచో వారిని శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించవలెను.మంచినీరు ఎక్కువ సార్లు త్రాగాలి. ఇంటి నుంచి బయటకు వెళ్ళేముందు ఒక గ్లాసు మంచి నీరు త్రాగాలి.

ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లని నిమ్మరసముగాని, కొబ్బరి నీరు లేదా చల్లని నీరు త్రాగాలి. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్ళినప్పుడు తలతిరుగుట మొదలైన అనారోగ్య సమస్యలు ఏర్పడితే దగ్గరలో వున్న డాక్టరు గారిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవచ్చును.ఎండ తీవ్రంగా ఉన్నపుడు చేయకూడనివి : సూర్య కిరణాలకు, వేడి గాలికి గురి కాకుడదు, వేడిగా ఉన్న సూర్యకాంతిలో గొడుగు లేకుండా తిరగరాదు. ేసవికాలంలో నలుపురంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదు.తలకు టోపీ లేక రుమాలు లేకుండా సూర్యకాంతిలో తిరగరాదు. వడదెబకు గురి అయిన వారిని వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవరాదుదగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చుటలో ఏమాత్రం ఆలస్యం చేయరాదు. మధ్యాహ్నం తరువాత (అనగా ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య కాలంలో) ఆరుబయట ఎక్కువ శారీరిక శ్రమతో కూడిన పని చేయరాదుఎండలో బయట నుంచి వచ్చిన వెంటనే తీపి పదార్ధములు మరియు తేనె తీసుకొన కూడదు. శీతలపానీయములు, మంచు ముక్కలు వంటివి తీసుకొంటే గొంతుకు సంబంధించిన అనారోగ్యము ఏర్పడుతుంది. వడదెబ్బకు గురికాకుండా ప్రజలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూచనలను పాటించాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో పి.రియూజ్ బేగం, డిపిఓ సమంత, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో అంబేద్కర్ విగ్రహం కొరకు... అంబేద్కర్ భవనం కొరకు స్థలం కేటాయించాలి



**పుట్టపర్తి మార్చి 24 మనంన్యూస్ :** సత్య శ్రీ సాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో విశ్వ విజ్ఞాన్, భారతరత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కొరకు, అంబేద్కర్ భవనం కొరకు రెండు ఎకరాల స్థలం కేటాయించాలని అదేవిధంగా పార్లమెంట్ సభ్యుల నిధులతో జిల్లాలో స్థలం కేటాయించి న స్మశాన వాటిక లకు ప్రహరీ గోడలు నిర్మించి అందులో (బోర్లు వేయించి) నీటి వసతి కల్పించాలని జిల్లా దళిత సంఘం నాయకులు పిజిఆర్ఎస్లో జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పడి దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తున్నది అప్పటి జిల్లా కలెక్టర్ల దృష్టికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ భవనముకు స్థలం కేటాయించాలని పలుమార్లు వినతులు ఇవ్వడం జరిగిందని,అందుకు స్పందించారని కానీ...ఇంతవరకు కార్యచరణ కు నోచుకోలేదని,కావున తమరు ఈ విషయం పై దృష్టిసారించి గతంలో ఇచ్చిన వినతులను పరిశీలించి 2 ఎకరాల స్థలం కేటాయించాలని రాబోయే 14.04.2025 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి కి అంబేద్కర్ నిలువెత్తు కాంస్య విగ్రహానికి శంకుస్థాపన తమ అమృత హస్తాలు మీదుగా శంకుస్థాపనను అదే విధంగా జిల్లాకు సంబంధించిన మంత్రుల చే అంబేద్కర్ భవనానికి లైబ్రరీకి శంకుస్థాపన చేయాలని,మా దళిత సంఘాల నాయకులు మాజీ డివిఎంసి సభ్యులు ప్రస్తుత డివిఎంసి సభ్యులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని,కావున ఆ కార్యక్రమాన్ని కొనసాగించాలని లేనిపక్షంలో జయంతి ఉత్సవాన్ని నిరసనలతో అడ్డుకుంటామని, తెలియజేస్తున్నా మని,అదేవిధంగా ఈ జిల్లాలో స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించిన కొందరి అగ్రవర్ణాల వారి కబంధ హస్తాల్లో నే ఉన్నాయని,అట్టి వాటిని వెంటనే సర్వే చేయించి గ్రామపంచాయతీ రికార్డుల్లోకి రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కించాలని,జిల్లాలో ఉన్న స్మశాన వాటిక లకు పార్లమెంట్ సభ్యుల నిధులతో ప్రహరీ గోడలను నిర్మించి నీటి వసతి కోసం బోర్లు వేయించాలని, తమరి ద్వారా పార్లమెంట్ సభ్యులను కోరుతున్నామని,అదేవిధంగా జిల్లాలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని,అందులో ఇంతవరకు పెండింగ్లో ఉన్న భూములను గతంలో ఎవరికైతే 'డి" పట్టాలు ఉన్నాయో వారికే చెందు విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని, ఈమధ్య జాతీయ నాయకుల విగ్రహాల మీద గుర్తు తెలియని వ్యక్తులు దాడులు చేయడం జరుగుతున్ననీ,అందులో ముఖ్యంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పైన ఇలాంటి చర్యలు ఎక్కువ అవుతున్నాయని,ఎంతటి వారైనా, ఎలాంటి వారైనా ఇలాంటి దాడులు చేసినప్పుడు ముద్దాయిలను వెంటనే అరెస్టు చేసి నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని,మీ ద్వారా కూడా హోం మంత్రి ని,జిల్లా ఎస్పీ ని కోరుతున్నామని,ఇలాంటి దుశ్చర్యలు ఈ జిల్లాలోఎక్కడా జరక్కుండా జిల్లా ఎస్పీ పటిష్ట మైనటువంటి నిఘా ఏర్పాటు చేయాలని,. ముఖ్యంగా జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వర్ధంతి మాజీ ప్రధాని దళిత బంధు మొట్టమొదటి దళిత ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వర్ధంతి, ఈ మధ్యనే ప్రభుత్వం వారు అధికారికంగా ప్రకటించిన భారత దేశంలోనే మొదటి దళిత ముఖ్యమంత్రి శ్దామోదరం సంజీవయ్య జయంతి వర్ధంతి లాంటి ప్రభుత్వ కార్యక్రమాలకు ఈ జిల్లాలో ఉన్న దళిత కుల సంఘాల నాయకుల పేర్లను సాంఘిక సంక్షేమ శాఖ వారు సేకరించుకుని ఒక రిజిస్టర్లు లో నమోదు చేసుకొని వారికి తప్పకుండా ఆహ్వానాలను అందించాలని, ఆ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా వేదిక మీదకు ఆహ్వానించాలని, తమరి ద్వారా సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల వారిని కోరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు మరియు జిల్లా డివిఎంసి సభ్యులు డాక్టర్ చేరుకూరి గంగులయ్య, గుమ్మగట్ట ఈశ్వరయ్య,పైపల్లె గంగాధర్ శ్రీనివాసు నాయక్ ఎంఎన్ మూర్తి పెద్దన్న కోనాపురం కురుగుంట గోవిందు గొల్లపల్లి నాగేంద్ర మడకశిర సోము కుమార్, సోమన్న, పాండురంగమూర్తి, ఎమ్మార్ మూర్తి, గురు స్వామి, బుక్కపట్నం నరసింహులు దేవి ప్రకాష్ గడ్డం శ్రీనివాసులు, కోటికొండ కృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు

# నేలరాలిన అరటితోటలు.. నష్టపోయిన రైతులు

బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది..మంత్రి నియోజకవర్గం ఇన్చార్జ్ హరీష్ బాబు

**ముదిగుబ్బ మార్చి 24 మనం న్యూస్:** ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని ముదిగుబ్బ మండలం ఇందుకూరు, కొడవండ్లపల్లి, మర్తాడు, ఈదులపల్లి, దొరిగల్లు, కొండగట్టుపల్లి, కోటిరెడ్డిపల్లి గ్రామాల్లో సంభవించిన అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న రైతుల అరటి తోటలను సోమవారం రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పరిశీలించారు. శనివారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు రైతుల పండ్ల తోటలు దెబ్బతినడం విధితమే. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ వాటిని పరిశీలించి బాధిత రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని తన నియోజకవర్గం ఇన్చార్జ్ హరీష్ బాబు, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,సంబంధిత అధికారులు కలసి సోమవారం ఉదయం గ్రామాలకు వెళ్లి పంట నష్టపోయిన ఇందుకూరు గడ్డం లోకనాథ్ రెడ్డి,ఎన్ శ్రీనివాసులు,రంగాపురం సురేంద్ర నాయుడు చిత్రవారిపల్లి బాబు, వెంగమునిలను పరామర్శించారు.పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా హరీష్ బాబు సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టపరిహారం తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత రైతులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్ని విధాల అండగా నిలుస్తారన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వం తరఫున రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు ఇచ్చారని హరీష్



బాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడుఅంజన్ రెడ్డి, నాయకులు గడ్డం ఓబిరెడ్డి, కృష్ణమూర్తి, పోతుకుంట రాజు, సుబ్బారావు పేట పవన్ కుమార్ రెడ్డి, చిన్న కోట్ల చంద్ర, భాస్కర్ నాయక్, ప్రసాద్ బాబు, ప్రభాకర్, లక్ష్మీనారాయణ, ఈదులపల్లి కృష్ణారెడ్డి, శంకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి

ప్రిన్సిపల్ ఎం.జాఫర్



**అగళి,మార్చి 24 మనం న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న ఏపీ మోడల్ కాలేజ్ ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ మార్చి నెల 18వ తేదీ నుండి ప్రారంభం అయ్యాయి మే నెల 22వ తేదీ వరకు ఏపీమోడల్కాలేజీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ ఎం.జాఫర్ తెలిపారు. ఏపీ మోడల్ కాలేజీలో ఎం పీసీ,బైపిసి,సిఈసి, ఎం ఇ సి కోర్సులు కలవు, విద్యార్థిని, విద్యా ర్థులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అయితే 150 రూపాయలఫీజుచెల్లించాల్సి ఉంటుంది, ఓసి,బిసి,ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులు అయితే 200 రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఫోటో,విద్యార్థి సంతకం, ఆధార్ కార్డు, పదవ తరగతి హాల్ టికెట్ తో ఆన్లైన్లో అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ మోడల్ కాలేజీ ప్రిన్సిపల్ ఎం.జాఫర్ తెలిపారు.

# “హంద్రీ నీవా కాలువ లైనింగ్ పనులు వెంటనే ఆపి, కాలువ వెడల్పు చేయాలి



**పుట్టపర్తి మార్చి 24 మనం న్యూస్ :** హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను వెంటనే ఆపి కాలువ వెడల్పు పనులను చేపట్టాలని రైతు సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు పేర్కొన్నారు.ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎ. హరి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం పుట్టపర్తి సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి, జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి,రైతు సంఘం( సిపిఐ ) జిల్లా నాయకులు మహాదేవ, కాటమయ్యా,రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు గిరీష్, పాల్గొని ప్రసంగించారు.హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు తక్షణమే ప్రారంభించాలని పంట కాల్వల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలి,కరువు పీడిత ప్రాంతంగా వున్న రాయలసీమ పంటపొలాలకు నికరసాగు జలాలు తీసుకరావడానికి గతం నుండి అనేక ప్రతిపాదనలు చేయబడ్డాయని,వ్యవసాయం కనీసంగా జీవించాలంటే సాగులోని 30 శాతం భూమికి కనీస సాగునీటి వనరులు కల్పించాలని “జాతీయ ఇరిగేషన్ కమీషన్” 1972 లో సూచించిందని తెలిపారు.2004లో ఏర్పాటయిన జయతి ఘోష్ కమీషన్, 2009 లో స్వామినాథన్ ఫౌండేషన్ వారి నివేదిక, 2012 లో ఐ కార్ న్యూ ఢిల్లీ కమిటీ వారు ఇచ్చిన నివేదికతో పాటు, రాష్ట్ర విభజన సందర్భంగా శ్రీకృష్ణ కమీషన్ నివేదిక ఈ ప్రాంతాల అభివృద్ధికి సాగునీటి అవసరాన్ని, అందుకు ప్రభుత్వాలు తీసుకోవలసిన చర్యల గురించి సిఫారస్సు చేసారని తెలిపారు.హంద్రీనీవా ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 80,000బీ అనంతపురం జిల్లాలో రెండు దశల కింద 3,45,000, కడప జిల్లాలో 37,500బీ చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి వుంది. అయితే ప్రస్తుత కాలువ సామర్థ్యం అందుకు అనుగుణంగాలేదు. కావున వరద కాలంలో ఎక్కువ నీటిని తీసుకోవడానికి వీలుగా పదివేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచుతామని 2019లో అనంతపురం జిల్లా పామిడి బహిరంగసభలో ముఖ్యమంత్రి హెరీదాలో శ్రీచంద్రబాబు నాయుడు ప్రకటించారని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం హంద్రీనీవా కాలువ గురించి పట్టించుకోలేదని తెలిపారు.కాలువ వెడల్పు కోసం రైతులు, రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు చేసిన ఆందోళనల తర్వాత 07-06-2021న జివో నెంబర్ 29 విడుదల చేసిందని దీని ప్రకారం 6,300 సామర్థ్యంతో కాలువ నిర్మాణం చేపడుతామని, అందుకు రూ.6,182 కోట్లు ఖర్చు అవుతాయని అంచనా వేసారు. అయితే నిధులు విడుదల చేయకపోవడంతో పనులు జరగలేదని ఆరోపించారు.గత ప్రభుత్వం హంద్రీనీవా కాలువ వెడల్పుకు, పంట కాలువల నిర్మాణానికి నిధుల ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహాన్ని మొన్నటి ఎన్నికల్లో వ్యక్తం చేసి తెలుగుదేశం కూటమి ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపించారని, రానున్న బడ్జెట్ లో హంద్రీనీవా కాలువ వెడల్పును పదివేల క్యూసెక్కులకు పెంచేందుకు, ఆయకట్టు భూములకు సాగునీరు ఇచ్చేందుకు అవసరమైన పంటకాల్వల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కీలకమైన సాగునీటి వనరులనుకలిపిస్తారని రైతాంగంలో వున్న ఆశలను నెరవేరుస్తామని పాలకులు చెపుతున్న మాటలు ఆచరణలో అమలు చేయడం లేదని ఆరోపించారు. రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా దాదాపు 6 లక్షలకు పైగా ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి ఉందన్నారు.ప్రభుత్వాలు మారుతున్న రాయలసీమ సాగునీటి వనరుల అభివృద్ధి ఆశించినంతగా జరగడం లేదన్నారు.కాలువ వెడల్పు చేయకుండా లైనింగ్ చేయడానికి 404,405 జీవోలను విడుదల చేసిందన్నారు, కావున రైతులకు లైనింగ్ వల్ల తీవ్ర నష్టం జరుగుతుంది, ఇప్పటికే జిల్లాలో వ్యవసాయం చేయాలంటే రైతులకు వ్యవసాయం గిట్టుబాటు గాక అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారు లైనింగ్ వేస్తే భూగర్భ జలాలు అడగండి పోయి పంటలు పూర్తిగా దెబ్బ తినే పరిస్థితి నెలకొంటుంది. కావున లైనింగ్ టెండర్ రద్దుచేసి కాలువ పదివేల క్యూసెక్కులసామర్థ్యానికి పెంచి రైతుల ప్రయోజనాలు కాపాడాలని ప్రభుత్వాన్ని ఏపీరైతుసంఘంజిల్లాకమిటీప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఈకార్యక్రమంలో ఏపి రైతు సంఘం నాయకులు సోమశేఖర్, రమణ, లక్ష్మి నారాయణ, రాజా రామిరెడ్డి, సిద్దా రెడ్డి, కదిరిప్ప, మారుతీ, శ్రీరాములు, నాగిరెడ్డి, పాల్గొన్నారు.

# హిందూపురం నియోజకవర్గంలో హనీ ట్రాప్ కలకలం



### - వాట్సాప్ కాల్‌లో పరిచయం - వీడియో కాల్స్‌లో బ్లాక్ మెయిల్

**లేపాక్షి మార్చి 24 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా లేపాక్షిలో హనీ ట్రాప్ వ్యవహారం కలకలం రేపింది. లేపాక్షి మండలం కొండూరు గ్రామానికి చెందిన ధనుంజయ అనే యువకుడు ఒక మహిళను ఎరగా వేసి గుర్తు తెలియని వ్యక్తులకు న్యూడ్ వీడియోలు చేసి వాటిని రికార్డ్ చేసుకుని బెదిరింపులకు గురి చేస్తున్న ఒక ముఠాను అరెస్టు చేసి రిమాండ్కు పంపారు లేపాక్షి పోలీసులు. బాధితుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు నలుగురు వ్యక్తులతో పాటు ఒక మహిళను అరెస్ట్ చేశారు. ధనుంజయ యువకుడు పక్క ప్లాన్ గా తన సమీప బంధువైన ఒక మహిళ ద్వారా కొంతమందికి న్యూడ్ వీడియో కాల్స్ చేసి కవ్వింపు చర్యలకు దిగింది నమ్మిన గుర్తుతెలియని వ్యక్తులు మహిళతో వీడియోలో ఇష్టారాజంగా మాట్లాడి మోసపోయారు. అదే వీడియోలు రికార్డ్ చేసి ధనుంజయ యువకుడు వారికి కాల్ బ్యాక్ చేసి నీ వీడియో బయట పెడతానంటూ బెదిరింపులకు దిగి లేపాక్షి మండల కేంద్రానికి చెందిన సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి నుండి 1,5,000 ఫోన్ పే చేయించుకున్నాడు. ఇదే సంఘటనలోనే మరో రెవెన్యూ సెక్రెటరీ తో బెదిరించి సుమారు 8 లక్షల దాకా ఫోన్పేల్ చేయించుకున్నాడు ధనుంజయ్. బాధితుల ఫిర్యాదు మేరకు సమగ్ర విచారణ చేపట్టిన పోలీసులు టెక్నికల్ దర్యాప్తు చేసి నిందితులను గుర్తించారు. న్యూడ్ వీడియో కాల్ చేసిన మహిళతోపాటు మరో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, నాలుగు సెల్ ఫోన్లతో పాటు 45 వేల నగదును స్వాధీనం చేసుకుని హిందూపురం కోర్టులో హాజరు పరిచారు పోలీసులు

హనీట్రాప్ వాట్సాప్ కాల్తో పరిచయం... వీడియో కాల్తో బ్లాక్ మెయిల్ అల్లుడి డైరెక్షన్లో అత్త వ్యవహారం.. వందల్లో బాధితులు పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలుఆమె వాట్సాప్ కాల్ చేస్తారు. తియ్యటి మాటలతో పరిచయం చేసుకుంటారు. ఆమె మాటలకు అటువైపు వ్యక్తి ఫిదా కావాల్సిందే. ఇలాగే కొద్దిరోజులు వ్యవహారం నడుపుతారు. తమ లైన్లోని వచ్చాడని నమ్మకం కుదిరాక వీడియో కాల్ చేసి మాట్లా డుతూ బ్లాక్మెయిలు పాల్పడతారు. ఇదంతా ఓ అల్లుడి డైరెక్షన్లో అత్త సాగిస్తున్న వ్యవహారం. అత్త హనీట్రాప్ చేయడం, అల్లుడు సెటి లెమెంట్ చేయడం.. ఇవీ లేపాక్షి పోలీసుల విచారణలో వెల్లడైన అంశాలు, వివరాల్లోకి వెళితే లేపాక్షి మండలం కొండూరుకి చెందిన ధనుంజయ కొంత కాలంగా తన అత్తతో పరిచయం లేని వ్యక్తులకు ఫోన్ చేయించి, హనీట్రాప్ చేసి డబ్బులు లాగుతున్నాడు. అయితే లేపాక్షికి చెందిన ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ నెల 17న కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతికత సాయంతో నిందితులను గుర్తించారు. ఇందులో కొండూరికి చెందిన అల్లుడు ధనుంజయతో పాటు హిందూపురం పట్టణానికి చెందిన అత్త. లేపాక్షి బీసీ కాలనీకి చెందిన రవికుమార్, కొండూరుకి చెందిన రమేష్ని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు.

వీడియో కాల్తో..హిందూపురం ప్రాంతంలో డబ్బున్న వారి నెంబర్ సేకరించి అత్త వాట్సాప్ లో వాయిస్ కాల్ మాట్లాడుతుంది. అలా తరచూ కొద్ది రోజులు మాట్లాడు తుంది. ఈక్రమంలో అవతలి వ్యక్తిని రెచ్చకొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తుంది. ఈక్రమంలోనే అవతలి వ్యక్తి ఒక అడుగు ముందుకు వేశాడంటే వీడియో కాల్ ద్వారా ఎక్స్పొజింగ్ చేస్తుంది. ఆ వీడియోని అవతలి వ్యక్తికే స్క్రీన్ షాట్లు పంపి బ్లాక్మెయిల్ చేస్తుంది. డబ్బులు ఇవ్వలేదంటే సోషల్ మీడి యాలో షేర్ చేస్తామని, బందువులకు పంపుతామని బెదిరిస్తారు. చేసేది లేకఅడిగినంతఇచ్చుకోవాల్సిందే.హనీట్రాప్ డైరెక్షన్ అంతాఅల్లుడు,అతడి బావ మరిదిచే. వారు చెప్పిన మేరకే స్క్రిప్ట్ ఉంటుంది. వారు చెప్పిన వ్యక్తిని ట్రాప్లోకి దింపుతుంది. వారు దిగారని తెలిసిన వెంటనే అవతలి వ్యక్తిని బ్లాక్మెయిల్ చేస్తారు.

వందల్లో బాధితులు?హనీట్రాప్ విషయంగా పోలీసులకు ఫిర్యాదు చేసింది ఒక్కడే. ఎందు కంటే ధనుంజయ అనే వ్యక్తికి చాలా మంది భయపడతారు. అతడు గతంలో ఓ పత్రికలో పని చేయడమే కారణం. దీంతో పాటు ఆర్టీఐ కింద అధికారులను బెదిరించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ఈ నేపథ్యంలో సమస్య ఎందుకని అడిగినంత ఇచ్చుకుంటు న్నారు. ఒక హిందూపురం నియోజకవర్గంలో వందల సంఖ్యలో వీరి బాధితులు ఉన్నారంటే హనీట్రాప్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ధనుం జయ గతంలో ఒక వీఆర్ ఓని ఇంటికి పిలిపించుకొని లక్షల్లో డబ్బును గుంజారు. తాజాగా మరో వీఆర్ పై కన్నేశారు. వీరి బెదిరింపులకు తాళలేక ఒక వ్యక్తి మృతి చెందాడు. వీరు సుమారు. రూ.4 కోట్ల వరకు గుంజినట్లు సమాచారం, ఫిర్యాదు చేయడానికి బాధితులు ఎవరూ ముందుకు రాలేదు. అందులో ఎక్కువ శాతం అధికారులే ఉండటం కారణం.

# పంట నష్టపోయిన రైతులకు సిపిఐ అండగా ఉంటుంది..

### - ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకండి
### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ



**అనంతపురం. మార్చి 24మనం న్యూస్ ప్రతినిధి :** అకాల వర్షాల కారణంగా ఛీనీ పంట నష్టపోవడంతో ఎల్లనూరు మండలం నీరజాంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ, వెంగప్పలు ఆత్మహత్య లకు యత్నించి అనంతపురం ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతుండడం విధితమే. కాగా సోమవారం వారిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె. రామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమన్న యాదవ్, అనంతపురం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్సులు నారాయణస్వామి,సి.మల్లికార్జున,సిపిఐ,ఏఐటియుసినాయకులు పరామర్శించారు.ఈ సందర్బంగా రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు తమ సిపిఐ అండగాఉంటుందన్నారు.పంటనష్టం జరిగిందనో, చేతికి రాలేదనో అధైర్యపడి ఆత్మహత్యలకు పాల్పడరాదన్నారు. తాము ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, అవసరమైతే పోరాటాలు చేసి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.



# హిందువులు,ముస్లింలు, క్రైస్తవులకు స్మశాన వాటిక స్థలం కేటాయించాలి..

### - ఆర్డిఓ శ్రీనివాసలకు బిజేపి వినతి...

**గుంతకల్లు మార్చి 24 మనం న్యూస్ :** పట్టణంలో హిందువులు,ముస్లింలు, క్రైస్తవులకు స్మశాన వాటిక స్థలం కేటాయించాలని సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులుకి గుంతకల్ పురపాలక సంఘం కమిషనర్ నయిమ్ అమ్మద్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్ మాట్లాడుతూ..గుంతకల్ పట్టణ అభివృద్ధి జనాభా పెరుగుదల కారణంగా హిందువులు ముస్లింలు క్రైస్తవులకు స్మశాన వాటిక స్థలం కేటాయించాలని అదేవిధంగా పట్టణ శివారులోనే ఎస్ ఎస్ ట్యాంక్ దగ్గర సర్వేనెంబర్ 339 గల స్థలం స్మశాన వాటికకు సరిపడుతుందా లేదా ఉన్నతాధికారులు పరిశీలించి అక్కడ గుంతకల్ పట్టణం రెండున్నర లక్ష జనాభా గల మంచినీటి ట్యాంక్ ఎస్ ఎస్ ట్యాంక్ ఉన్నది అక్కడ ఓబికలు కూడా ఉన్నాయి ఒకసారి ఉన్నత అధికారులు పరిశ్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిఎం మహేష్ ,పట్టణ ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, జెసి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు చిన్న కళావతి కార్యదర్శి మునిరాజు జి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం ఇచ్చినవాగ్దానాలను తక్షణమే అమలు చేయాలి

హామీలు అమలు చేయకపోతే ఉద్యమాలు తప్పవు - నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి - సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్



**సింగనమల మార్చి 24 మనం న్యూస్:** శింగనమలమండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తొమ్మిదవ మండల మహాసభ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి, జాఫర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి లు హాజరయ్యారు, ముందుగా రామాలయం దగ్గర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, లు జెండాను ఆవిష్కరించారు. అనంతరం 300మందితోర్యాలీగా వెళ్లి వాసవి కళ్యాణమండపంలో మహసభ నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారం చేపట్టి ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న మితవాద మతోన్మాద కార్పొరేట్ శక్తుల విధానాలను నిరంతరం కమ్యూనిస్టులుగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనుకూల సిద్ధాంతాన్ని నరేంద్ర మోడీ మరింత ముందుకు తీసుకుపోయేందుకు పావులు కదుపుతోందని, దేశంలో ప్రాంతాల మధ్య మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెడుతూ విద్వేషాలను రెచ్చగొడుతోందన్నారు, నరేంద్ర మోడీ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా రాష్ట్రాల హక్కులను హరింప చేస్తోందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే వారిపై నక్సలైట్ అనే ముద్ర వేస్తూ ప్రజాస్వామిక విలువలను అణచివేస్తోందన్నారు. దేశాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పెట్టేందుకు వారికి అనుకూలమైన చట్టాలను తీసుకొస్తోందని, దేశంలో వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని, రైతుల ఆశయాలను రెట్టింపు చేస్తామని అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల అప్పులు పెరిగి పంటలకు గిట్టుబాటు ధరలు లేక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. దేశంలో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతోందని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మాటలు అడియాశలై ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతున్నారని, కార్పొరేట్ శక్తులకు నరేంద్ర మోడీ ఊడిగం చేస్తున్నారని,కార్పొరేట్ శక్తుల దౌర్భాగ్య పరిస్థితుల నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు, మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలన్నారు. అందుకోసం మార్చి 23వ తేదీ నుండి అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చామన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి మాట్లాడుతూ! గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామన్న వాగ్దానాలు ఆవిరై పోయాయని, అవి కూడా స్మశానాల్లో ఊరికి దూరంగా, అణువు గాని చోట ప్లాట్లు కేటాయించడం వల్ల ప్రజలు ఇల్లు కట్టుకునేందుకు మొగ్గు చూప లేదన్నారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం కావస్తున్నా ప్రజలకిచ్చిన వాగ్దానాలను ఏఒక్కటి కూడా అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు, మేము అధికారంలోకి రాగానే పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు పేదలకు స్థలం కేటాయించి ఒక్కో ఇంటికి 4 లక్షల రూపాయలు అందించి ఇసుక సిమెంటు ఇనుము ఉచితంగా పంపిణీ చేస్తామన్న వాగ్దానాలు ఏమయ్యాయని నిలదీశారు, సూపర్ సిక్స్ పథకాల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చిన పాపాన పోలేదన్నారు, ఎన్నికల ముందు ప్రజలను నాడి పట్టుకొని, ప్రజలను మోసం చేసి వాగ్దానాలకు ప్రలోభ పెట్టి ఓట్లు దండుకొని పీఠం దక్కించుకొని సంవత్సరం పూర్తి అవుతున్నా ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని, ఇవి మోసపూరిత వాగ్దానాలు తప్ప మరొకటి కాదన్నారు, హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని హామీలు అమలు చేయకపోతే కమ్యూనిస్టులుగా మెడలు వంచైనా హామీలు అమలుకు ఉద్యమాలకు సంసిద్ధంగా ఉన్నామన్నారు, సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతోందని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు, అకాల వర్షాల వల్ల రైతులు పెట్టిన పంటలు పూర్తిగా నేలకొరిగి రైతులు లబోదిబోమంటుంటే రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం దుర్మార్గమన్నారు, రైతులు కూలీలు నిత్యం కరువుతో అల్లాడుతుంటే, వారి యోగక్షేమాలు ప్రభుత్వాలకు పాలకులకు పట్టవా? అని నిలదీశారు, అనంతరం సిపిఐ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. సిపిఐ నూతన మండల కార్యదర్శిగా మధు యాదవ్ సహాయ కార్యదర్శులుగా నేసే మధు, చికెన్ భాషా లను, కౌన్సిల్ సభ్యులుగా 31మందిని ,కార్యవర్గ సభ్యులుగా 11 మందిని ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాస్ చౌదరి రైతు సంఘం నాయకులు లలితమ్మ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మునిస్వామి, ఓబుళపతి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బయన్న, చంద్రశేఖర్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, రామ సుబ్బారెడ్డి, రూప్లో నాయక్ జయరాం నాయక్ ఆదినారాయణ సుంకన్న రామాంజనేయులు నారాయణస్వామి ప్రభాకర గంగాధర విజయ్ కమలమ్మ లక్ష్మక్క దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.




# అకాల వర్ష ప్రభావంతో జిల్లాలో నష్టపోయిన రైతులకు పంట రాయితీ

- కొత్తగా పంటలు వేసుకోవడానికి తోడ్పాటు



**పుట్టపర్తి, మార్చి,24 మనం న్యూస్** : జిల్లాలోమార్చి నెల 22వ తారీఖు నాడు వీచిన వేగవంతమైన గాలులు అకాల వర్ష ప్రభావంతో జిల్లాలోని అరటి తోటలు నష్టపోవడం జరిగినది. జిల్లాలో ముఖ్యంగా తాడిమర్రి మండలంలో దాడితోట గ్రామం మరియు ముదిగుబ్బ మండలంలో కొడవాండ్లపల్లి, కొండగట్టుపల్లి, మార్తాడు మొదలు గ్రామాల్లో ప్రాథమిక అంచనా మేరకు దాదాపుగా 108.5 హెక్టార్లలో 115 మంది రైతులకు చెందిన అరటి తోటలునేలకుఒరగడంజరిగినది.దీనివలనరైతాంగంనష్టపోకుండా, ప్రభుత్వ ముసహాయచర్యలుచేపట్టడానికి కావలసిన సమాచారాన్ని క్రోడికరిం చడానికి" జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు ఉద్యాన శాఖ మరియు రెవెన్యూ శాఖ సిబ్బందిని నియమించి సంయుక్తంగా క్షేత్రస్థాయిలో ప్రతి రైతు పొలాన్ని సందర్శించి జరిగిననష్టాన్ని ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అంచనా వేసి నివేదికలు ఉన్నతాధికారులకుసమర్పించబడును. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులకు పంటరాయితీసహాయమేకాకుండారాబోవురోజుల్లోకొత్తగాపంటలు వేసుకోవడానికి కూడా ఉద్యాన శాఖ ద్వారా తోడ్పాటు అందజేయబడును. జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్ సోమవారం ప్రకటనలో తెలిపారు.




# ఇళ్ల స్థలాల అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్లంబర్స్ నిరసన ర్యాలీ - ఉన్నతాధికారుల నివేదిక అందిన వెంటనే చర్యలు చేపడతాం...తహసీల్దార్ నటరాజ్




**ధర్మవరం మార్చి 24 మనంన్యూస్ :** పట్టణంలోని 650-2 సర్వే నెంబర్లలో జరిగిన అవినీతి అక్రమాలపై సోమవారం సిపిఐ ఏ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో వందలాది మంది ప్లంబర్స్ నిరసన ర్యాలీ నిర్వహించారు. 650-2 సర్వే నెంబర్ క్రింద జరిగిన పట్టాల పంపిణీ అంతా గోల్ మాల్ గా ఉందని, అర్హులైన ప్లంబర్స్ కు అన్యాయం జరిగిందని ప్లంబర్స్ అసోషియేషన్ నాయకులు ఆరోపించారు.వెంటనే చర్యలు తీసుకొని అర్హులకు న్యాయం చేయాలని తాసిల్దార్ ను కోరారు. ఇందుపై తహసీల్దార్ నటరాజ్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో విచారణ జరుగుతోందని,విచారణ పూర్తయ్యి, తమ ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే చర్యలు చేపడతామన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ 650-2 సర్వే నెంబర్ క్రింద ఏకంగా యూనియన్ మాటున ముగ్గురు వ్యక్తులు కుటుంబ సభ్యుల పేర్లతో పట్టాలు పొందడం జరిగిందన్నారు.ధర్మవరం పట్టణంలో ఎక్కడ చూసినా ఇళ్ల పట్టాల పంపిణీలో అవినీతి అక్రమాలే కొట్టొస్తున్నట్టు కనిపిస్తున్నాయన్నారు. పేదలకు అందాల్సిన ఇళ్ల పట్టాలన్నీ కొందరికే పరిమితం కావడంతో బాధితులంతా ప్రజాసంఘాలను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడిందన్నారు. తాజాగా 650-2 సర్వేనెంబర్ లో అర్హులకు పట్టాలు దక్కక పోవడంతో బాధితులంతా ఏకమై ఉద్యమిస్తున్నారన్నారు. కాగా సిపిఐ వాటి అనుబంధ శాఖ ఏఐటియుసి ఆధ్వర్యంలో ప్లంబర్స్ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ నిరసన ర్యాలీ గాంధీ నగర్ సర్కిల్ నుంచి ప్రారంభమై ఎన్టీఆర్, కళాజ్యోతి, కాలేజ్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, సిరికల్చర్ కార్యాలయం మీదుగా పట్టణ శివార్లలోని 650-2 సర్వేనెంబర్ స్థలాల వరకు కొనసాగింది.ఈ ర్యాలీకి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ముసుగు మధు, చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జింకా చలపతి, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూ నాయకులు ఎర్రంశెట్టి రమణలు నాయకత్వం వహించారు. విషయం తెలుసుకున్నతహసీల్దార్ నటరాజ్ అక్కడికి చేరుకొని, ఆందోళన కారులకు నచ్చ చెప్పడానికి ప్రయత్నించారు. ఇక్కడ జరుగుతున్న అవినీతి, అక్రమాలపై నిగ్గు తేల్చడమే కాక అర్హులైన ప్లంబర్స్ కు న్యాయం జరిగే వరకూ తాము ఇక్కడ నుంచి కదిలేది లేదని ప్లంబర్స్ బైటాయించారు. ఇందుకు స్పందించిన తాసిల్దార్ నటరాజ్ 650-2 క్రింద సర్వేనెంబర్ ఒకటిలో 2024 ఫిబ్రవరి నెలలో పట్టాలు ఇచ్చారన్నారు. ఈ పట్టాలన్నీ అక్రమంగా తీసుకున్నవేనని తాము ప్రాథమికంగా తేల్చామన్నారు. రెవెన్యూ, నిబంధనల ప్రకారం కాకుండా ఇద్దరు నాయకుల కుటుంబ సభ్యులకే పట్టాలు లభించినట్లు తమ విచారణలో తేలిందన్నారు. పట్టణ పరిధిలో ఒక సెంటు స్థలం మాత్రమే ఇవ్వాలన్న నిబంధన ఉందని, వాటిని కూడా తుంగలో తొక్కి ఎవరికి అనుగుణంగా వారు ఒకటిన్నర నుంచి మూడు సెంట్లు చొప్పున పట్టాలు పొందారన్నారు. ఖాళీ స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్లు తీసుకోవడం కూడా చట్ట విరుద్ధమన్నారు. 76 మందికి పట్టాలు ఇవ్వగా 15 శాతము మంది మాత్రమే ఇందులో అర్హులుగా ఉన్నారని, మిగిలిన వారందరూ అనర్హులేనని అన్నారు. వీటిపై నివేదిక తయారుచేసి కలెక్టర్ కు నివేదిస్తామన్నారు. ఈ నివేదిక రాగానే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. ఈ విషయంలో ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దని తహసీల్దార్ స్పష్టమైన హామీ ఇవ్వడంతోఆందోళనకారులుతమఆందోళన విరమించారు. సిపిఐ నాయకులు జింక చలపతి మాట్లాడుతూ ఇప్పటికైనాఅధికారులుపూర్తిస్థాయిలో విచారించి నిజమైన ప్లంబర్స్ కు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు రమణ, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,సకల రాజా, చెన్నంపల్లి శ్రీనివాసులు, హరి, శ్రీధర్, నాగేంద్ర, ప్లంబర్స్ అసోసియేషన్నాయకులుగోవిందరాజులు,అన్నం లక్ష్మీనారాయణ, తాజ్, ఆంజనేయులు, మహిళా సమాఖ్య నాయకురాలు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన మిల్లెట్ మేళా

▪ వందలాది మంది రైతులకు దశ, దిశ నిర్దేశించిన మేళా, ▪ ఉత్తేజపరిచిన కళాకారుల బృందాలు






**అనంతపురం మార్చి 24 మనం బ్యూరో :** అనంత సుస్థిర వ్యవసాయ వేదిక ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని పోలీస్ కన్వెన్షన్ సెంటర్ నందు గత మూడు రోజులపాటు జరిగిన మిల్లెట్ మేళా సోమవారం ముగిసింది. మన వ్యవసాయం పంటలు, వంటలు, ఆరోగ్యం అనే నినాదంతో ఈ మూడు రోజులు మేళ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మేళా ఏ ఎఫ్ ఆర్ డి టి, రిడ్స్ స్వచ్ఛంద సంస్థ, జన జాగృతి, రెడ్స్, పాస్, కార్డ్, ఆపిల్, ఎఫ్.ఇ.ఎస్, టింబక్టు కలెక్టివ్, మాస్, వాసన్ తదితర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల తోపాటు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, పెద్ద సంఖ్యలో సుస్థిర వ్యవసాయదారులు పాల్గొన్నారు. అనంతపురం మాజీ కలెక్టర్ జనార్ధన్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ ఎన్ ఐ ఆర్ డి డైరెక్టర్ జనరల్ డబ్ల్యూ ఆర్ రెడ్డి, జమ్మూ కాశ్మీర్ మాజీ డిజిపి గోపాల్ రెడ్డి, ఏపీ మాస్ సీఈవో ఎండి సి ఎస్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్నలు మొదటిరోజు ప్రారంభ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తద్వారా ప్రజల ఆరోగ్యాలను రక్షించుకోవడంతోపాటు రైతుల ఆర్థికపరమైన వెసులుబాటు కల్పించేందుకు వీలవుతుం దన్నారు. రసాయనిక పద్ధతుల్లో పండించిన పంటల వలన వివిధ అనర్థాలు సంభవిస్తున్నాయని, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వాలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. రెండవ రోజు మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ఇండియా పిలుచుకునే డాక్టర్ఖాదర్ వలి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో చిరుధాన్యాలను ప్రజలకు అందివ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశాడు. మిల్లెట్స్ వాడకం పెంచే విధంగా ప్రభుత్వాలు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఎరువుల సబ్సిడీకి ఇస్తున్న దానిలో పావవంతు చిరుధాన్యాల సాగుకు కేటాయించిన ఎంతో ప్రయోజనం ఉంటుందని, చిరుధాన్యాలపై జీఎస్టి మినహాయించాలని, పిడిఎస్లో చిరుధాన్యాలను ప్రజలకు అందించాలని కోరాడు. దీర్ఘకాలిక జబ్బులకు మన ఆహా రమే ప్రధాన కారణమని, మన ఆహారంలో మార్పులు చేసుకుంటే జబ్బులకు దూరంగా ఉండవచ్చునని సూచించాడు. వీటి పట్ల ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించాలని, ఇటువంటి కార్యక్రమం నిర్వహించేందుకు 18 సంస్థలు కలిసి ముందుకు వచ్చి మేలా నిర్వహిం చడాన్ని అభినందించాడు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, వ్యవసాయ శాస్త్రవేత్త చంద్రమోహన్ రెడ్డి, జనరల్ మేనేజర్ అనురాధ, సెంటర్ ఫర్ కలెక్టివ్ డెవలప్మెంట్ వ్యవస్థాపక కార్యదర్శి త్రిలోచన్ శాస్త్రి, తదితరులు ప్రసంగించారు. ఆఖరి రోజు జరిగిన మేళాలో విశ్రాంత వైస్ ఛాన్సలరు బండి వెంకటేశ్వర్లు అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వాతావరణ పరిస్థితులతోపాటు, ప్రస్తుత ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ పద్ధతుల్లో మార్పులు చేయాల్సి ఉందని సూచించారు. ఒక్కసారి పంటల సాగు విధానంలో మార్పులు తీసుకొచ్చినా ఇబ్బందులు తప్పవని చెప్పారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేస్తూ రావాల్సి ఉందన్నారు. అదే విధంగా ప్రభుత్వాలకు దీర్ఘకాలిక దృష్టి వ్యవసాయంపై లేదని











చెప్పారు. అప్పటి అవసరాలకు అనుగుణంగా వ్యవసాయాన్ని చూస్తోందని చెప్పారు. అలా కాకుండా దీర్ఘ కాలిక లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా వ్యవసాయరంగాన్ని అభివృద్ధి పరచాల్సి ఉందన్నారు. అదే విధంగా ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతే రైతును ఆదుకునే బీమా విధానాన్ని మరింత పటిష్ఠ పరచాల్సి ఉందన్నారు. అనంతరం వనం ప్రసాద్ మాట్లాడుతూ చిరుధాన్యల వాడకం ఆవశ్యతకను తెలియజేశారు. చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యపరంగా చేకూరే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా కళాకారుల బృందాలు వారి ప్రదర్శనతో ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ తో పాటు రాయలసీమ జిల్లాలో పచ్చుల వలన పంటలకు ఏ రకంగా మేలు జరుగుతుందన్న ఫోటో ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంది అదే సందర్భంలో వివిధ రకాల గ్రామీణ కళా ప్రదర్శనలు ఆకర్షించాయి. అనంతరం కార్యక్రమం ముగింపులో మూడు రోజులపాటు విజయవంతం చేయడంలో కృషి చేసిన వారందరికీ ప్రశంసాపత్రాల, మెమెంటోల ద్వారా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టరు వై.వి.మల్లారెడ్డి, రిడ్స్ సంస్థ ప్రతినిధి వి. క్రిష్ణప్ప, జనజాగృతి సంస్థ ప్రతినిధి పి. బలరాం, రెడ్స్ సంస్థ ప్రతినిధి భానుజ, పాస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎస్. రామప్ప, యాపిల్ సంస్థ ప్రతినిధి తిరుపాలు, కార్డు సంస్థ ప్రతినిధినిర్మల, ఎఫ్ఇ ఎస్ ప్రతినిధి సహదేవ, వలి, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వారి సిబ్బంది, జిల్లా నలుమూలనుండివందలాదిమంది రైతులు పాల్గొన్నారు.











# ఉద్యాన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 24 మనంన్యూస్ :** ఈదురుగాలులతో జిల్లాలో పంటలు నష్టపోయిన ఉద్యాన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్ ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో ఈదురుగాలులతో అరటి, మొక్క జొన్న, దానిమ్మ, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. అధికారిక సమాచారం మేరకే సుమారు రూ.35 కోట్లకు పైగా నష్టం జరిగిందని పేర్కొన్నారు. యల్లనూరు, పుట్లూరు, పెద్దవడుగూరు, యాడికి, శింగనమల మండలాల పరిధిలో అరటి తోటలు దెబ్బతిన్నాయని వివరిం చారు. పంట చేతికొచ్చే సమయంలో నేలకొరగడం బాధాకం మన్నారు. ప్రాథమిక అంచనా మేరకే శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల్లో సుమారు 1400 ఎకరాల్లో అరటి, బొప్పాయి, మామిడి పంట నష్టం జరిగిందన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేస్తే చేతికందాల్సిన పంట నేలనంటడంతో అన్నదాతల ఆవేదన అంతా ఇంతా కాదన్నారు. ఫిబ్రవరిలో అరటి టన్ను రూ.25 వేల వరకు ఉంటే ప్రస్తుతం పూర్తిగా ధరలు పడిపోయాయని తెలిపారు. ఇలాంటి తరుణం లో పెట్టుబడులు కూడా దక్కే సూచనలు కనిపించడం లేదన్నారు. అధికార యంత్రాంగం అన్ని పంటలకు సంబంధించి సమగ్రంగా నష్టం అంచనా వేసి రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు. అదేవిధంగా అకాల వర్షాలు, వడగళ్ల వానతో పంట నష్టపోయి యల్లనూరు మండలం నీర్జంపల్లికి చెందిన అరటి రైతులు లక్ష్మీనారాయణ, వెంగప్పలు ఆత్మహత్యకు యత్నిం చడం బాధాకరమని, ప్రభుత్వం రైతులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎన్నికల సమయంలో పెట్టుబడి సాయంగా రూ.20 వేలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం.. తీరా అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది పెట్టుబడి సాయం కూడా అందించలేదన్నారు. వైసీపీ హయాంలో ఉచిత పంటల బీమా పథకం ఎంతో మంది రైతాంగాన్ని ఆదుకుందని, కానీ చంద్రబాబు ఈ పథకానికి మంగళం పాడారని గుర్తు చేశారు. ఏదిఏమైనా అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలని కోరారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్లకు సత్వరమే న్యాయం చేయండి

ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీపోలీసు అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, మహిళా విభాగం డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

